నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
గురువారం 9 నవంబర్ 2023 : పేజీలు 11

## మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం



**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:**జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి.. డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగ దినోత్సవ కార్యక్రమ నిర్వహణలో భాగంగా బుధవారం కడప మున్సిపల్ మైదానంలో జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతుల శాఖ, సమగ్ర శిక్ష కడప వారి సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణ కిషోర్ జెండాను ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ప్రపంచ స్థాయిలో జరిగిన వివిధ దివ్యాంగ క్రీడా పోటీలలో మన దేశానికి సంబంధించిన విభిన్న ప్రతిభావంతులు అద్భుతమైన విజయాలను సాధిస్తున్నారని కొనియాడారు. వికలత్వం శాపం కారాదని లోపాన్ని అధిగమించి విజయపథం వైపు విభిన్న ప్రతిభావంతులు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం అందించాలని తద్వారా విభిన్న ప్రతిభావంతులు తమ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోగలుగు అవకాశం ఏర్పడుతుందన్నారు. అంతేగాక వారికి అండగా ఉంటూ ధైర్యాన్నిస్తూ నడిపిస్తే వారి నుంచి అద్భుత విజయాలు సాధ్యమవుతాయన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - నర్రెడ్డి తులసి రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ప్రొద్దుటూరులో రైతు వ్యతిరేక విధానాలపై ప్రభుత్వం అవలంబించే తీరును ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి గాంధీ రోడ్డు, టిబి రోడ్, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం వరకు రైతులతో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన చలో ప్రొద్దుటూరు కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశాన్ని అప్పుల భారత్ గా చేసిందన్నారు. 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాల లో పండిట్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్‌సింగ్ వరకు 13 మంది ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం 46 లక్షల కోట్లు అప్పు చేయగా 2014 నుంచి 2023 వరకు కేవలం 9 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం 109 లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని వివరించారు. ఇండియా ఇస్ ఫర్ సేల్ అన్నట్లుందని, గత ప్రభుత్వాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను మోదీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని తెలిపారు. విమానాశ్రయాలు రైల్వేస్టేషన్లో ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసి లాంటి సంస్థలను అమ్మకానికి పెట్టిందన్నారు. వంట గ్యాస్, డీజిల్, పెట్రోల్ ఎరువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. కాంగ్రెస్ పాలనలో అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ముడిచమురు ధర 140 డాలర్లు ఉండగా దేశంలో లీటర్ డీజిల్ 50 రూపాయలకు లీటర్ పెట్రోల్ 70 రూపాయలకు సరఫరా చేయడం జరిగిందని, మోడీ పాలనలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర బ్యారెల్ కు 30 నుండి 60 డాలర్లు ఉన్నప్పటికీ దేశంలో లీటర్ డీజిల్ 100 రూపాయలకు, లీటర్ పెట్రోల్ 112 రూపాయలకు ఉండడం శోచనీయమన్నారు. మోడీ పాలన లో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం పెరిగిందని, మణిపూర్లో మానవ ఇతిహాసంలోనే కనివిని ఎరుగని విధంగా మారణ హెూమం జరిగిందని, డబుల్ ఇంజన్ ట్రబుల్ ఇంజన్‌గా మారిందని విమర్శించారు. మోడీ పాలనలో ప్రజలకు అచ్చేదిన్ కు బదులు చచ్చేదినాలు వచ్చాయని, సబ్ కా వికాస్ బదులు సబ్కా వినాష్ జరుగుతోందని దుయ్యబట్టారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు తీరని ద్రోహం చేసిందని, ప్రత్యేక హెూదాకు పంగనామాలు



మిగతా 2లో



### ముఖ్యమంత్రి పర్యటనకు
# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఈనెల 9న రాయచోటి జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ గిరీష పి.ఎస్, శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్‌లు అధికారులతో కలిసి ఈనెల 9 గురువారం ఉదయం రాయచోటి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పర్యటనకు సంబంధించినఏర్పాట్లను పరిశీలించారు. సుద్ధలవాండ్లపల్లి రోడ్డులో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, అభి కన్వెన్షన్ సెంటర్, రాజధాని ఫంక్షన్ హాల్ తదితర ప్రాంతాలలో చేస్తున్న భద్రత ఏర్పాట్లను వారు పరిశీలించారు. హెలిపాడ్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని, హెలిపాడ్ నుండి సీఎం వెళ్లే రహదారి పొడవున బారికేడింగ్ ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తిచేయాలన్నారు. సచివాలయం సిబ్బందిని నియమించి ప్రజలనుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభి కన్వెన్షన్ సెంటర్, రాజధాని ఫంక్షన్ హాల్‌లో

మిగతా 2లో

# సొంత గడ్డపై జగన్ గురేంటి!

**-పట్టు సడలకుండా నిలుపు కుంటాడా!**
**-ప్రభుత్వ వ్యతిరేకత**
**-సొంత పార్టీ నేతలే మధ్య నలుగుతున్న విభేదాలు**
**-ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్దుబాట్లు ఎలా**
**-పార్టీ శ్రేణుల్లో అంతర్మధనం**



**కడప సిటీ మేజర్ న్యూస్:** పార్టీ ఆవిర్భావం నుంచి సొంత గడ్డపై ఎదురులేని ఆధి పత్యాన్ని సాగస్తూ వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ పట్టు సడలకుండా ఎలాంటి గురి పెడతారు. గత ఎన్నికల్లో పదికి పది అసెంబ్లీ స్థానాలు, రెండుకు రెండు పార్లమెంట్ స్థానాలను అంచనాలకు మించిన మెజార్టీతో గెలుపొందిన ఉమ్మడి కడప జిల్లాలో ఈసారి ఆ పట్టు కొని సాగడం సాధ్యమేనా! ప్రభుత్వ వ్యతిరేకత, సొంతపార్టీలో అంతర్గతంగా నలుగు తున్న విభేదాల నేపథ్యంలో సొంత గడ్డపై జగన్ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ నేతలు మాట్లాడుకుంటున్నారు. సంక్షేమ పథకాలతో జగన్ ధీమాగా ఉన్నా,కొన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తోందని ఇందుకు తోడు నియోజకవర్గ నేతల మధ్య సఖ్యత లేకపోతే ప్రతిపక్షానికి సానుకూల వాతావరణం ఏర్పడుతుందన్న ఆందోళన పార్టీ శ్రేణులు కనిపిస్తోంది. ఇందుకు తోడు చంద్రబాబు అరెస్ట్ తో సానుభూతి పవనాలూ మరింత అనుకూలంగా మారుతున్న అంచనాలు పార్టీలో ఉన్నాయి.ఇలాంటి తాజా పరిణామాలు జగన్ సొంత ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీకి ఊరట నిస్తుండగా అధికార వైసిపిలో ఎక్కడ పట్టుసడలుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**నియోజకవర్గ వర్గాల్లో వర్గపోరు.**

జిల్లాలో అంతాతానై జగన్మోహన్ రెడ్డి నడిపిస్తున్నా, నియోజకవర్గ నేతల మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి .అధినేత జిల్లాకు చెందిన వాడు కావడంతో విభేదాలకుంపట్లు బహిర్గతంకాకుండా అంతర్గతంగా నలుగుతున్నాయి. ఈ పరిణామాలు ఎన్నికలవేల బయటపడితే పార్టీకి

మిగతా 2లో



## డికేటి భూములు పంపిణీ చేయ్యాలని ఆర్డీఓకీ వినతి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మండలము గండికోట రెవెన్యూ గ్రామ పరిధిలోని నేరెళ్ళ కోన సమీపంలో సర్వే నెం.234 లో యస్సీ,ఎస్టీ కులాల వారికి డికేటి భూములు పంపిణీ చెయ్యాలని కోరుతూ బిజెపి నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఆర్డీవో కీ వినతి పత్రం అందించారు . అనంతరం మేకల ఆంజనేయులు మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని యస్సీ ఎస్టీ కులాల వారికి భూ పంపిణీ చెయ్యాలని జాతీయ మరియు రాష్ట్ర యస్సీ ఎస్టీ కమీషన్లకు అర్జీలు సమర్పించగా స్పందించిన కమీషన్లు నిరుపేద యస్సీ ఎస్టీ కులాల వారికి భూ పంపిణీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ కి మరియు తహశీల్దార్లు కు సిఫార్సులు చేసిన ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని తక్షణమే భూ పంపిణీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళ నాయకురాళ్ళు నాగస్వరం గోవిందమ్మ, నాసరీ అరుణ తదితరులు పాల్గొన్నారు

## వైద్యులు లేక రోగుల ఇక్కట్లు

**కొండాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో వైద్యులు లేకపోవడంతో రోగులు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 24 గంటల వైద్య సేవలు అందించాల్సి ఉంది అలాంటి వైద్య కేంద్రంలో నలుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే పనిచేయుచున్నారు. బుధవారం వారిలో డాక్టర్ సుజాత డిప్యుటేషన్ పై జమ్మలమడుగులో విధులలో ఉండగా ,డాక్టర్ శాంబశివారెడ్డి ఫ్యామిలీ పిజీషియన్ ప్రోగ్రాం లో ఉన్నారు బుధవారం డాక్టర్లు లేకపోవడంతో రోగులు అనేక బాధలు పడాల్సి వచ్చింది. బుధవారం కొందరు రోగులు ఆసుపత్రికి వచ్చారు వైద్యులు అందుబాటు లేరని వాపోవుచున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొండాపురంలో వైద్యశాలలో డాక్టర్ తప్పని సరిగా అవసరముంది. కొండాపురం ప్రాథమిక వైద్య శాలలో ఖచ్చితంగా డాక్టర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మినుము పంట పరిశీలన



**వల్లూరు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోటూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సాయి జ్యోతి బుధవారం పర్యటించారు, రబీలో సాగు చేసిన మినుము పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు. ఖరీఫ్ సీజన్లో సెప్టెంబర్ నెలలో మంచి వర్షాలు కురవడం వలన రబీ సీజన్ లో అత్యధిక శాతం మినుము పంట సాగు చేయడం జరిగిందన్నారు, ప్రస్తుతం అక్కడక్కడ మినుము పంట వర్షాభావ పరిస్థితుల వల్ల పైరు బెట్ట దశకు చేరుతున్నాయి అన్నారు. వల్లూరు మండలంలో 2546 ఎకరాలలో మినుము పంట సాగు చేయడం జరిగిందని. ఇందులో 664ఎకరాలు నీటిపారుదల కింద మరియు 1882 ఎకరాలు వర్షాధారం కింద సాగు చేశారన్నారు. ( ఇలా చేయడం వలన మొక్కకు త్వరగా పోషకాలు అంది బెట్టను కొద్ది మేర పైరు తట్టుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, గోటూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి విగ్రహ ప్రతిష్ట



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని చిలమకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పూర్వ విద్యార్థులు 1997-98 సంవత్సర 10వ తరగతి విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల నందు సరస్వతి విగ్రహాన్ని నెలకొల్పారు. విగ్రహంనకు ప్రాణప్రతిష్ట చేసి అనంతరం విద్యార్థులకు అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. వారు చదువుతున్నప్పటికీ ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలతో సత్కరించుకుని వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సంజీవరెడ్డి, ప్రస్తుత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం రాజంపేటలో ఇంకా వేగవంతం చేయాలని బుధవారంతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు నారా లోకేష్‌ని ఉండవల్లిలో ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా పలు విషయాలపై లోకేష్ తో చర్చించారు., రాష్ట్రంలో జరిగిన ఓటర్ వెరిఫికేషన్ పై లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజంపేట నియోజకవర్గంలో ఓటర్ వెరిఫికేషన్ చేశారని మరియు మీరు చేస్తున్న "మన భూతే మన భవిష్యత్" ప్రత్యేక కార్యక్రమం కూడా చాలాఆదర్శనీయమైందని బత్యాలని అభినందించారు. సోమలరాజు చంద్రశేఖర్ రాజు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొండా శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నేత మాజీ సర్పంచ్ కొల్లి రవి నాయుడు, రాయ వెంకటరమణ, గ్రామకమిటీ అధ్యక్షుడు అబ్బూరి వెంకటేశ్వర్లు,సింగనమల నాగార్జున పాల్గొన్నారు.



## సొంత గడ్డపై జగన్ గురేంటి!

**(మొదటి పేజీ తరువాయి)**తీవ్ర నష్టం జరుగుతుందన్న అభిప్రాయాలు రాజకీయాలు పరిశీలకులలో వ్యక్తం అవుతున్నాయి. జమ్మలమడుగు నియోజకవర్గం నుండి మొదలుపెడితే ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిల మధ్య సఖ్యత కనిపించడం లేదు. వారి వర్గాలు సర్దుబాటు ధోరణితో పనిచేసే పరిస్థితులు కనిపించడం లేదు .ఒకటి రెండు సార్లు ఇరువర్గాల మధ్య గొడవలు కూడా అక్కడ చోటుచేసుకున్నాయి. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇదే పరిస్థితి. ఇక్కడ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎమ్మెల్సీ రమేష్ యాదవులకు మధ్య సఖ్యతలేదు. ఇద్దరుకలిసి కార్యక్రమాలు కొనసాగించే పరిస్థితులు కనిపించడం లేదు. వీరు ఎవరికివారుగా ఉంటున్నారన్నఆందోళన పార్టీశ్రేణుల్లో కనిపిస్తోంది. కమలాపురం లోనూ బయటికి పక్కకు పోయినా ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి , ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ మల్లికార్జున రెడ్డి వర్గాల మధ్య విభేదాలు ఉన్నాయి. వీరిద్దరూ కలిసి తిరుగుతున్నా, ఎవరివర్గాలువారితో ఉంటూ వస్తున్నాయి. కడప అసెంబ్లీలో వర్గ విభేదాలు అని చెప్పుకునే స్థాయిలో సమస్య లేకపోయినా ఇటీవల కడప టిక్కెట్ ఆశించే వారి సంఖ్య పెరుగుతోంది.ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా టిక్కెట్ తిరిగి నాకే అన్ని ధీమాలో ఉన్నారు. ఈయనతో పాటు మాజీ మంత్రి తనయుడు సోహైల్ మరో నేత అబ్జల్ ఖాన్ టికెట్ రేసులో ఉన్నారు .వీరిలో ఒకరి టికెట్ దక్కితే మిగతావారు ఏ మేరకు సహకరిస్తా అన్నది చూడాల్సిన పరిణామం. బద్వేల్ లో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఆయన బంధువు విశ్వనాథరెడ్డి,ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి లు ఎవరికి వారుగా ఉంటున్నారు. రాజంపేట అసెంబ్లీలో ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి,జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి వర్గాల మధ్య విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీరి మధ్య విభేదాలు పోస్టర్ లు వేసుకునే స్థాయికి చేరాయి.

ఇలా ఈ నియోజకవర్గాల్లో వర్గవిభేదాలు కొనసాగు తున్న తరుణంలో పార్టీలో ఆందోళనకు తావిస్తోంది. రైల్వే కోడూరు, రాయచోటిలలో ఇలాంటి పరిస్థితులు పెద్దగా కనిపించలేదు కానీ మైదుకూరులో కూడా




ఎమ్మెల్యే ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, డిసిసి బ్యాంక్ చైర్మన్ తిరుపాల్ రెడ్డివర్గాలమధ్య సఖ్యత కనిపించడం లేదు. పులివెందులలో మాజీమంత్రి వైయస్ వివేకా హత్యకేసు,వైయస్ కుటుంబంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు కూడా ప్రతికూల చర్చలకు తావునిస్తున్నాయి. ఇలా తనసొంత నియోజకవర్గం పులివెందుల మొదలుకొని ఉమ్మడి కడపలో ఒకటి రెండు చోట్ల తప్ప అన్ని నియోజకవర్గాల్లోనూ నేతల మధ్య విభేధాల కుంపట్లు రంగులు తఉండడం,ప్రభుత్వ వ్యతిరేకతను కపిపిచ్చే స్థాయిలో కొందరు ఎమ్మెల్యేల పనితీరు,ప్రభుత్వ విధానాలు లేకపోవడం లాంటి కారణాలు జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలో ఆ పార్టీపట్టుపై సందేహాలు ఏర్పడుతున్నాయి .మరి జగన్ మోహన్ రెడ్డి 2014 ,2019 ఎన్నికల నాటి ఫలితాలు రావాలంటే సొంత గడ్డ పై ఎలాంటి వ్యూహం అవలంభిస్తారన్నది ఆపార్టీ వర్గాలతో పాటు,జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**(మొదటి పేజీ తరువాయి)**పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. హెలిపాడు ఏర్పాటు, బ్యారికేడింగ్, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, వాహనాల పార్కింగ్, ప్రోటోకాల్, త్రాగునీటి సౌకర్య కల్పన తదితరాల అంశాలలో తీసుకోవాల్సిన చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై తగు సూచనలు జారీ చేశారు. ఎక్కడ కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, ఆర్డీఓలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి మురళి, తాసిల్దార్ హేమంత కుమార్, మున్సిపల్ కమిషనర్ గంగా



ప్రసాద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**(మొదటి పేజీ తరువాయి)**పెట్టిందని రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కి తిలోదకాలు ఇచ్చిందన్నారు. కడప జిల్లాలో సేల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికిందని, దుగ్గరాజపట్నం ఓడరేవును విస్మరించిందన్నారు. పోలవరం ప్రశ్నార్థకమయ్యిందని, విజయవాడ, విశాఖ మెట్రో రైలు ఊసే లేదని, విశాఖ కొత్త రైల్వే జోన్ లేదు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మకానికి పెట్టిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, కేవలం నాలుగు సంవత్సరాలలో 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్రప్రదేశ్ గా మార్చిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ లేదని, రౌడీలు రాజ్యమేలుతున్నారన్నారు. అరాచక ఆంధ్ర ప్రదేశ్ అయిందని వాపోయారు. ఆఫ్ఘనిస్థాన్ లో తాలిబాన్ల పాలనను మించిపోయిందని, ల్యాండ్, సాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, ఎర్రమట్టి, సబ్సిడీ బియ్యం మాఫియాలు స్వైర విహారం చేస్తున్నాయని, అవినీతి ఆంధ్ర ప్రదేశ్ గా మారిందని విమర్శించారు. రాష్ట్రం మధ్య ఆంధ్ర ప్రదేశ్ బూతాంధ్రప్రదేశ్ బూతుల ఆంధ్ర ప్రదేశ్ గంజాయి ఆంధ్రప్రదేశ్లో తయారయిందని, కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు మద్యం ఇసుక పెట్రోలు డీజిల్ నిత్యవసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని, బాదుడే బాదుడు అన్నట్లుందని విమర్శించారు. అప్పుడు ఫుల్ అభివృద్ధిని సంక్షోభంలో సంక్షేమం అన్నట్లుందన్నారు. అమ్మ ఒడి నాన్న పుట్టికి చాలడం లేదు నవరత్నాలు నకిలీ రత్నాలయ్యాయి ఆరోగ్యశ్రీ అనారోగ్య స్త్రీ అయింది మాట తప్పడం మడమ తిప్పడం దినచర్య అయింది రైతులు రగిలిపోతున్నారు మహిళలు మందుబాబులు మండిపోతున్నారన్నారు. ఉద్యోగులు ఉడికిపోతున్నారని, యువత ఆగ్రహా వేషాల్లో ఉందని, ఈ నేపథ్యంలో అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి రావలసిన చారిత్రక ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆరు సూత్రాల కార్యక్రమం అమలవుతుందని, 6 లక్షల రూపాయల వరకు వ్యవసాయ రుణాల మాఫీ, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా ప్రతి నిరుపేద కుటుంబానికి నెలకు 6000 ఆర్థిక సహాయం సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు రాయలసీమ ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా అభివృద్ధి ప్యాకేజీ అమలు పోలవరం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం రాజధానితో సహా విభజన చట్టంలో పేర్కొనబడి అపరితంగా ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని వివరించార్ను. జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ జిల్లాలో కరువు విలయతాండవం చేస్తూ ఉంటే ఒక్క మండలాన్ని కూడా కరువు మండలం గా ప్రకటించకపోవడాన్ని శోచనీయమన్నారు. పునః పరిశీలన జరిపి జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి యుద్ధ ప్రాతిపాదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తాంత్యాకుమారి మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం మహిళలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పాలన వంట గ్యాస్ సిలిండర్ 410 రూపాయలకే సరఫరా చేయగా మోదీ ప్రభుత్వం ?1000 దాటడం గర్హనీయమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రము మద్యం ఏరులై పారుతుందన్నారు. తాగుబోతులు మహిళలు తాళిబొట్లు తాకట్టు పెడుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్ జకరయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్ ప్రొద్దుటూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ కన్వీనర్ సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కు బస్సుల స్థానంలో కొత్త బస్సులు నడపాలి

**-రాజంపేట నియోజకవర్గం జనసేన వీర మహిళ రెడ్డి రాణి**



**అన్నమయ్య బ్యూరో మేజర్ న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీలో పాత బస్సులు తీసేసి కొత్త బస్సులు నడవాలని రాజంపేట నియోజకవర్గం జనసేన వీరమహిళ రెడ్డిరాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. చెక్కు బస్సులు తో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని దీంతో ఆర్టీసీ బస్సుల్లో తిరిగే సామాన్య పేద కుటుంబీకులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆమె ఆరోపించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లో ఆర్టీసీ బస్సు బీభత్సం కార ణంగా మృత్యు వాత పడిన కుటుం బాలకు, ప్రభుత్వం 20 లక్షల పరిహా రమిచ్చి, చనిపోయిన ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కండక్టర్ కుటుంబంలో ఒకరి ఉద్యోగం కూడా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం చాలా బాధాకరమైన విషయం అని ఆమె విచారం వ్యక్తం చేశారు. సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తున్న వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలోని రోడ్లు దుర్భరంగా ఉన్నా యని దాని కారణంగానే, వాటిలో తిరిగిన బస్సులు అతి కొద్ది రోజు ల్లోనే షెడ్డుకు చేరడం మరియు కాలం చెల్లిన బస్సుల ప్రయాణంతో ఆర్టీసీ బస్సు ప్రయాణం భరోసా లేకు డా పోయిందని ఆమె దుయ్య బట్టారు. ఆర్టీసీని ప్రభుత్వ పరంచేశామని చెప్పుకునే వైకాపా ప్రభు త్వం, నేటి వరకు ఒక్క కొత్త బస్సు కొనకపోగా కనీసం మర మృత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. విజయవాడ ఆర్టిసి ప్రమాద మృతులకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. లని, అలాగే కాలం చెల్లిన బస్సులకు స్వస్తి పలికి, కొత్త బస్సులను కొని, ఆర్టీసీ బస్టాండులను మరమ్మత్తులు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సమావేశం



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సమావేశం శ్రీ శ్రీ బుడ్డయ్య స్వామి మఠం, సింహాద్రిపురం. మండల కన్వీనర్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కడప జిల్లా ధర్మ ప్రచారక్ మండల కన్వీనర్ కమిటీ సభ్యులు డిసెంబర్లో జరిగే హిందూ సమ్మేళనం గురించి చర్చించడం జరిగినది . సమరసత సేవా ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ధర్మ ప్రచారం చేస్తూ గ్రామ గ్రామాన దైవభక్తి, దేశభక్తి, పెంపొందింప చేస్తూ కుల, మత, వర్గ, వర్ణా, లింగ బేధాలను రూపుమాపుట సమరసతను సాధిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి...

**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం గోపి దిన్నే ఎంపీటీసీ జయమ్మ భర్త రెడ్డప్ప (43) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి బుధవారం రెడ్డప్ప మృతికి సంతాపం ప్రకటించారు. ఆయన గోపి దిన్ని, జుంజురపెంట పంచాయితీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వైకాపా కు నమ్మకమైన ఓ నాయకుని కోల్పోయినట్లు తెలిపారు.ఆ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రెడ్డప్ప మృతికి ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైకాపా నాయకుడు బెంగళూరు మల్లికార్జున రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, సర్పంచులు సహదేవ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, చినరాయుడు, పలువురు వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

## ప్రజలకు పారదర్శకంగా పాలన : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** వైసీపీ హయాంలో ప్రజలకు పారదర్శక పాలన అందించిందని శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాల యంలో ఆయనమీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ మరో సారి వైసీపీ నాయకులను, గృహసారదులు, అధికారులను ప్రజల వద్దకు పంపనున్నారని, ఈ కార్యక్రమం పేరు జగన్ ఎందుకు మరలా సీఎం కావాలి అని, ఈ కార్యక్రమం 40 రోజుల పాటు జరగనుందని వివరించారు. కార్యక్రమం నేడు చౌడురులో మొదటిగా జరుగుతుందని, పార్టీమండల ప్రెసిడెంట్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఎంత ప్రయోజనం లబ్ధి పొందారో వివరించనున్నారన్నారు. వైసిపి జెండా స్థానిక నాయకులు ఎగురవేస్తారని, అన్ని కులాలు, మతాలు వారిని సమీకరించి వైసీపీ నాయకుల ఇంట్లో భోజనాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. స్థానిక నాయకుడు ఇంట్లో బస చేయాలని అన్నారు. ఒకొక్క గృహ సారథి రోజుకు 10 కుటుంబాలను మాత్రమే కలిసి ప్రభుత్వ హయాంలో అందిన లబ్ధి గురించి వివరించాలని సూచించారు. ఇంటికి జరిగిన మేలు, లబ్ధి వివరించి స్టికర్ అతికించాలని, ఇది పాలనను ప్రజలకు వివరించే ప్రయత్నం, అలాగే టిడిపి మోసకారి హామీలను ప్రజలకు గుర్తు చేసే కార్యక్రమం అని వివరించారు. వైసిపి పారదర్శక పాలన ప్రజలకు అందించిందని తెలపాలన్నారు. ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎమ్మెల్యేగా తాను కోరుకుంటున్నా నన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, జింకా విజయలక్ష్మి, భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి, కోనేటి సునంద, కాకర్ల నాగశేషారెడ్డి, రాయపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆటోతో సహా 12 ఎర్రచందనం దుంగలు పట్టివేత : ఇద్దరు తమిళులు అరెస్ట్



**సిద్దవటం మేజర్ న్యూస్:** సిద్దవటం రేంజ్ పరిధిలోని సిద్దవటం టౌన్ బీటు చిలకల బండ రాస్తా ప్రదేశంలో ఆటోతో సహ 12 ఎర్రచందనం దుంగలు పట్టికుని ఇద్దరు తమిళు లు అరెస్ట్ చేసినట్లు సిద్దవటం రేంజర్ కళావతి తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో బుధవారం విలేఖ రుల సమావేశంలో ఎర్రచందనం కేసుకు సంబందించిన వివరాలను రేంజర్ వెల్లడించా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం రాబడిన రహస్య సమచారం మేరకు తనతో పాటుగా సిద్దవటం ఎస్సై లక్ష్మి నారాయణ, డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సిద్దవటం టౌన్ బీటు అధికారి జి.రాజ శేఖర్ రెడ్డి, గొల్లపల్లి బీటు అధికారి బి. పెంచల రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కానిస్టేబుళు రాంకుమార్, నాగరాజు, అసిస్టెంట్ బీటు అధికారులు నారాయణ రెడ్డి, హైమవతి లతో కలిసి లంకమల అభయారణ్యంలోని కూంబింగ్ నిర్వహించడం జరిగిందన్నా రు. సిద్ధవటం రేంజ్ పరిధిలోని సిద్ధవటం టౌన్ బీటు ఆశ్రమం ఏరియా నుంచి పంచలింగాల రస్తా మీదుగా బోరింగ్ ఏరియాలలో దారులు రాస్తాలు తనిఖీ చేసుకుంటూ వెళు తుండగా చిలకల బండ రాస్తా ప్రదేశంలోకి రాగానే అక్కడ అడవికి ఏదో గుర్తు తెలియని వాహనం వెళ్లిన గుర్తులు కనపడ్డా యన్నారు. వెంటనే అప్రమత్తమైన తాము ఆ గుర్తుల వెంబడి వెళ్లడం జరిగిందన్నారు. ఒక అటో వద్దకు కొంతమంది గర్తు తెలియని వ్యక్తులు ఎర్ర చందనం దుంగలను మోసుకుని వస్తూ కంటపడ్డారన్నారు. వెంటనే తాము వారిని పట్టు కోవడానికి ప్రయత్నం చేయగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన అరివలగన్ చిన్నతంబీ, కడపకు చెందిన షేక్ గౌస్ లను పట్టుకోగా మిగిలిన వారు పరారయ్యారన్నారు. అటోతో సహ నిందితులు పరిగెత్తే క్రమంలో పడవేసిన 12 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారిస్తున్నట్లు రేంజర్ తెలిపారు.

## ప్రయాణీకులు కు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం



**రామాపురం, మేజర్ న్యూస్:** ప్రయాణీకులు కు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలో రూ 18 లక్షల ఎంపీ మిథున్ రెడ్డి ఎంపీ ల్యాడ్స్ నిధులుతో ఆర్ టి సి బస్ షెల్టర్ నిర్మాణ పనులుకు జరిగిన భూమి పూజలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన రామాపురంలో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ప్రయాణీకులు, ప్రజలు కోరిక మేరకు బస్ షెల్టర్ ను నిర్మిస్తున్నామన్నారు.బస్ షెల్టర్ లో మౌలిక వసతులుతో పాటు టాయిలెట్లును కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణ పనులను నాణ్యతగా,త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులుకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు.బస్ షెల్టర్ నిర్మాణానికి సహకరించిన ఎంపీ మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి లకు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుచున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి,వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు,సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ లు నాగభూషన్ రెడ్డి,పలవలి వెంకటరెడ్డి, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, సత్యాయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జలకళ కలగానే మిగిలేనా



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి అనే లక్ష్యంతో 5 ఎకరాల లోపల ఉన్న వారికి ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో బోర్లు వేయించి వారికి రైతుకు పూర్తిగా విద్యుత్ మోటార్ తో సహా ఇచ్చి రైతును ఆదుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం చిట్వేలి మండలంలో ఎటువంటి ఫలితాన్ని ఇవ్వలేదని రైతులు తీవ్రఅం దోళన వ్యక్తంచేస్తున్నారు ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ కూడా ప్రజల వరకు అవి చేరకపోవడం ప్రభుత్వ చర్యలకు అర్థం లేకుండా పోతున్నదని అలాగే దాదాపు నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం వచ్చి అయినప్పటికీ కూడా ఇంతవరకు మండలంలో ఎలాంటి పురోగతి లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది గత సంవత్సరం మండలంలో కొన్ని విలేజ్లు మాత్రమే జలకళలో సెలెక్ట్ అయి ఉండేవని కానీ ఈ సంవత్సరము మండలంలో అన్ని గ్రామ పంచాయతీలో కూడా జలకల కింద రావడం జరిగిందని విశ్వసనీయ సమాచారము రైతులు ఆయా సచివాలయాలకు వెళ్లి జలకల కింద అప్లై చేసుకోవచ్చు అని తెలుస్తున్నది అయితే ప్రస్తుతము ఆన్లైన్ సైట్ పనిచేయడం లేదని తొందరలోనే అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలియజేశారు.

## రాష్ట్ర ఉత్తమ ఉర్దూ అధ్యాపకుడిగా అక్తర్ భాష



**రాయచోటి, మేజర్ న్యూస్:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 11 వ తారీఖున జాతీయ విద్యా దినోత్సవం మరియు మైనారిటీసంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నాము జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని ఉర్దూ అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ తరుపున రాష్ట్ర ఉత్తమ ఉర్దూ అధ్యాపకునిగా అన్నమయ్య జిల్లా నుండి షేక్ అక్తర్ భాష పౌరశాస్త్రం ఉర్దూ మీడియం, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ,రాయచోటి ఎన్నుకోవడం జరిగిందని ఇతను నవంబర్ 11న విజయవాడలో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు. అక్తర్ భాష గత 20 సంవత్సరాల నుంచి రాయచోటి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో అధ్యాపక వృత్తిలో కొనసాగుతున్నారు. ఉర్దూ మీడియం లో మంచి విద్య బోధన, ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ఉర్దూ భాషాభివృద్ధి తో ఇతర సామాజిక కార్యక్రమాలలో పాల్గొంటున్న ఇతని కృషికి గాను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవార్డుతో పాటు నగదు పారితోషకం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మండలంలో పని చేయని చేతిపంపులు : పట్టించుకోని అధికారులు



కాశి నాయన మేజర్ న్యూస్ కాశీనయన మండలం లోని చెన్నారము రెడ్డి కొట్టాల అంగంపల్లి కోడిగుడ్లపాడు మిద్దెల కొండపేట ఎస్సీ కాలనీ సాయి శెట్టి పల్లె ఇటుకలపాడు అంబవరం మండలంలో పలు గ్రామాల్లో ప్రజలు రైతులకు, పశు వుల కు నీటికోసం కరెంటు రాక చేతిపంపులు పనిచేయక పోవటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల ప్రజలు రైతులు వాపోయారు. గత సంవత్సరాలు గడిచిన చెడిపోయిన చేతి పంపులు,బోర్ల గురించి అధికారులు పట్టించు కోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు సంబంధిత అధికారులు గ్రామాల వైపు చూసిన దాకలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంతధికారులు చర్యలు తీసుకోని ప్రజల నీటి సమస్య లు పరిష్కరించాలని మండల ప్రజలు కోరుకుంటూన్నారు.

## ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తెల్పండి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు బుధవారం జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి .అనంతరం ప్రభుత్వ వైద్యులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ నందు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని తెలియచేసారు, అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులతో భాద్యతగా మెలగాలని అలాగే చికిత్స విషయంలో నిర్లక్ష్యం వహించరాదని డాక్టర్లకు మరియు హాస్పిటల్ సిబ్బందికి తెలియచేశారు ఆస్పత్రి అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తన వంతు డాక్టర్లు కృషి చేయాలని అలాగే కిందిస్థాయి సిబ్బంది కూడా పేషెంట్లను బాగా చూసుకొని వారి పట్ల శ్రద్ధగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి మలికిరెడ్డి హనుమంతరెడ్డి, డైరెక్టర్లు, సురేష్, నాగరాజు,సుపరింటెండెంట్ రఫిక్ పాషా వైద్యులు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కార్యాలయాలలో ఘనంగా దసరా వేడుకలు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కార్యాలయంలో బుధవారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిటి హరికుమార్, ఆర్ ఐ రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, జూనియర్ అసిస్టెంట్ రాము, వీఆర్వోలు రత్నమ్మ, ప్రభావతి, విష్ణు, రజిత, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. తంబళ్లపల్లి మండల కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీడీవో, ఐకెపి, ఉపాధి హామీ కార్యాలయాల లో ఉమ్మడిగా దసరా వేడుకలు ఎంపీడీవో సురేంద్రనాథ్, ఏపిఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సరోజమ్మ, సీసీలు భవాని శంకర్, ఆదిలక్ష్మి, అంషీరా బేగం, కార్యాలయ సిబ్బంది బాలకృష్ణ నాయక్, రహీం, వివో సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు పీలేరు విద్యార్థులు ఎంపిక



**పీలేరు మేజర్ న్యూస్:** ఇటీవల తిరుపతి లో జరిగిన బాలికల అండర్ 17 పాటల పోటీలలో స్థానిక మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలికల ట్రిబుల్ జంప్ లో బి. కరుణ అనే బాలిక ప్రథమ స్థానం సాధించిందని. మరియు డిస్కస్త్రోలో ఎస్ నిత్య మొదటి స్థానం సాధించి పీలేరుకు గుర్తింపు తెచ్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుని వి రాధా రాణి మేజర్ న్యూస్ కు బుధవారం తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాని నీ తల్లిదండ్రులు అభినందించారు.

## కలామ్స్ విజన్ 2023 విజ్ఞానమేల ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి

**రామాపురం, మేజర్ న్యూస్:** కలామ్స్ విజన్ 2023 విజ్ఞానమేలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ వినయ్ కుమార్ అన్నారు ఈనెల 28 29 రాయచోటి లోనే రాయచోటిలోనే ఇంటర్నేషనల్ మెరిటేజ్ స్కూల్ నందు ఈ కార్యక్రమంలో జరుగుతుందన్నారు ఆసక్తి గల విద్యార్థులు పేర్లు చేసుకోవడం కోసం 62 81 45 35 50 నెంబర్ను సంప్రదించాలన్నారు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు పాల్గొంటున్నారు అనంతరం మండల కేంద్రంలోని మండలంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం వైస్ ప్రిన్సిపాల్ అఫ్రోజ్ బేగం కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విజయలక్ష్మి మునిరా నరేష్ తదితరు పాల్గొన్నారు.



# చిట్వేలలో నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాలు లేక కొన్ని శాఖలుఅద్దె భవనాలలో కార్యక్రమాలు కొనసాగించుకొనడం మనం చూస్తూ ఉన్నాము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రక్కన ఇంతకుముందు హాస్టల్ భవనంగా ఉపయోగించే విశాలమైనటువంటి భవనం నిరుపయోగమై అసాంఘిక కార్యక్రమాలకు అక్కడ నిలయంగా ఉంది అలాగే రోడ్ల భవనాల శాఖ కార్యాలయము మెటీరియల్ వేసుకోవడానికి నిర్మించిన భవనము పూర్తి నిరుపయోగంగా ఉండడం ఇరిగేషన్ మండల ఇంచార్జ్ అధికారులు ఉన్న అధికారులు రాక గత కొద్ది రోజుల నుంచి కార్యాలయం ఓపెన్ చేయకపోవడంఇరిగేషన్ డిపార్ట్మెంట్ ప్రత్యేకత ప్రభుత్వం లక్షలు కోట్లు ఖర్చుపెట్టి భవనాలు నిర్మించడం ఒక ఎత్తు అయితే నిరుపయోగమైన భవనాలను అందుబాటులోకి తీసుకురా వాలని మండల ప్రజలు కోరుతున్నారు అలాగే కెకందులవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో లేక కొన్ని భవనాలు ఖాళీగా ఉండటం తిమ్మయ్య గారి పల్లి లో అయితే పూర్తిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలు ఖాళీగా ఉండటం గమనించవచ్చు



ఈ భవనాలన్నింటిని ప్రభుత్వం ప్రత్యన్మయంగా ఉపయోగించు కున్నట్లయితే ప్రభుత్వానికి నిధులు ఖర్చు తగ్గి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది అని సమాజసేవకులు తెలియజేస్తున్నారు.

# జిల్లా చేయమంటే అక్రమ కేసులు పెట్టారు

### - జిల్లా సాధన సమితి నాయకులు ఆగ్రహం

మదనపల్లె,మేజర్ న్యూస్ : చారిత్రక నేపథ్యం కలిగిన మదనపల్లెను జిల్లా చేయాలని అఖిలపక్ష కమిటీ,జిల్లా సాధన సమితి పిలుపు మేరకు అప్పట్లో బి.కొత్తకోట పట్టణంలో బహిరంగ సభ మరియు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నందుకు పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమని జిల్లా సాధన సమితి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం వారు మదనపల్లి కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన మదనపల్లెను జిల్లా చేయాలని తామంతా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే వారు పట్టించుకోకపోవడంతో శాంతియుతంగా నిరసనలు తెలిపామన్నారు. దీంతో తమపై అక్రమ కేసులు పెట్టారని,ఆనాటి నుండి ఈనాటి వరకు మదనపల్లె కోర్టుకు నెలానెలా వాయిదాలకు తిరగడం జరుగుతోందన్నారు. కేసులతో తమకు భయం లేదని ఇప్పటికైనా ఇక్కడి ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుని మదనపల్లె జిల్లాగా ప్రకటించాలన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాటకొండ మధుబాబు,రాజంపేట అధికార ప్రతినిధి వెంకటేష్,జంగాల శివరాం, పఠాన్ ఖాదర్ ఖాన్,మొటుకు శివ,రాంబాబు,దేరంగుల నారాయణ, మరియు టీడీపీ,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి జగన్‌కు కరువు కనిపించలేదు

### -మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్ కు కరువు కనిపీయకపోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాయలసీమ ఉమ్మడి 4 జిల్లాలు వర్షాలు లేక అల్లాడిపోతున్నాయని, వేసిన పంటలు వానలేక ఎండిపోతే, వేయాల్సిన పంటలు వానలు లేక రైతులకు వేసే పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. కాని రైతుల కష్టాలు సీఎం కు తెలియవని విమర్శించారు. రైతులు ఎరువులు తెచ్చుకొని వర్షాల కోసం ఎదురు చూస్తున్నారని, ఆరు తడి పంటలకు కూడా నీరు ఇవ్వలేని పరిస్థితులు వుంటే కరువులేదని సీఎం జగన్ చెప్పటం దుర్మార్గమ న్నారు. అధికారుల నివేదికల ఆధారంగా కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు రైతులకు మేలు చేసేవను, పంటలు నష్ట పోయిన, లేదా వేయలేక పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాబు హయాంలో ఇసుక ఉచితమైతే, వైసీపీ హయాం లో సీఎం బంధువులకు ఇసుక రీచ్ లు కట్టబెట్టి ఇసుక అధిక ధరలకు విక్రయించడమే కాక, వేల కోట్ల రూపాయలు ఇసుక రీచ్ పై అక్రమంగా తమిళనాడు, కర్ణాటక తరలిస్తూ, ఇసుక ఉచితంగా ఇచ్చిన చంద్రబాబు పై కేసు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. గతంలో వైసీపీ హయాంలోనే భవన నిర్మాణానికి కార్మికుల కు పనులు లేక ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు ఇసుక కూడా ఉచితంగా ఇవ్వాలని, వర్షం కూడా బటన్ నొక్కి రప్పించాలన్నారు. చీప్ లిక్కర్ అమ్మి ప్రజల రక్తాన్ని తాగుతున్న ముఖ్యమంత్రి, ఎస్సీ, ఎస్టీ లు అన్నదమ్ములుగా అక్క



చెల్లెలుగా చెప్పుకునే సీఎం వారికి ఏ న్యాయం చేశారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందేవారు, నేడు అది శూన్యమన్నారు. సంక్షేమ పథకాల వలన ప్రజలు శాశ్వతంగా పేదలు గా మిగిలిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తున్నారని, ఆర్బీకేల ద్వారా వొరిగింది ఏమి లేదన్నారు.

రైతులు వలస పోయే అవకాశం లేకపోలేదన్నారు. కరువు తీవ్రత ఉన్నా మన జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించలేదని, త్వరలోనే కరువు ప్రాంతంగా ప్రకటించి వలసలు ఆపాలని, పనులు కల్పించాలని, ఉపాధి హామీ పనులు చేపట్టాలని వివరించారు. జిల్లా వాసిగా సీఎం ఉంటూ ఇక్కడి ప్రజలకు మోసం చేస్తున్న ముఖ్యమంత్రికి రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, నాయకులు గూడా మల్లిఖార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి

– ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యాబోధన చేపట్టడం ముఖ్యమంత్రి చారిత్రక నిర్ణయం



**వేముల మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్యాబోధన విధానం చేపట్టడం ముఖ్యమంత్రి చారిత్రక నిర్ణయం అని మాజీ ఎస్పీ ఎస్ఎంఎస్ కంపేనీ సివిఓ ఖలీల్ సౌదాగర్ అన్నారు.బుదవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక మబ్బుచింతల పల్లి లోని ఎంపీపీ పాటశాల ను మాజీ ఎస్పీ ఎస్ఎంఎస్ కంపేనీ సి వి ఓ ఖలీల్ సౌదాగర్ సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు.అనంతరం ఆయన విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు,బోర్డ్ పైన ఉపాధ్యాయులు తో కలిసి పాటశాల విద్యార్థులు ను విద్య బోధనలు తెలుసుకున్నారు.విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ,రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత విద్యను చదవాలని అలాగే గొప్ప ఉన్నత స్థాయి లో ఉండాలి అని అందుకు అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ద్వారా విద్య బోధన చేపట్టారు అని అన్నారు.ఆయన చిన్నారులతో కాసేపు ముచ్చటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మాబ్బుచింతల పల్లి పాటశాల పిల్లల కోసం ఎస్ఎంఎస్ కంపనీ అధ్వర్యంలో ఒక టీచర్ ను ఏర్పాటు చేశాం అని అలాగే విద్యార్థులకు ప్రతి సంవత్సరం విద్యా సమగ్రిఅందిస్తున్నాం అని,పిల్లలకు కావాల్సిన అన్ని విద్యసమగ్రి ఎస్ఎంఎస్ ద్వారా అందిస్తున్నాం అని అన్నారు,ఉన్నత పాఠశాల పిల్లలు కూడా ఇప్పుడు కార్పొరేట్ విద్యార్థులతో పోటీ పడుతున్నారు అని అన్నారు.అనంతరంపాటశాలప్రిన్సిపల్ రామాంజనేయులు రెడ్డి పాటశాల కు పెయింట్ వేపించలి అని కోరడం తో ఎస్ఎంఎస్ కంపెనీ మాజీ ఎస్పీ సివిఓఖలీల్‌సౌదాగర్‌స్పందించితొందరలోనే పెయింట్‌వెస్తంఅనిఅన్నారు.ఈకార్యక్రమం లో ఉపాధ్యాయులు,నాయకులు చల్లా సునీల్ కుమార్,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,శంకర్ ఉన్నారు.

# ఈ నెల 14 నుండి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

– ప్రారంభ వేడుకలకు ఎమ్మెల్యే నవాజ్ బాషాకు ఆహ్వానం – శాఖా గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షురాలు నైనారు మధుబాల ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగబోవు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 14న ప్రారంభ వేడుకలు,బాలల దినోత్సవానికి మదనపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు నవాజ్ బాషాను మదనపల్లె శాఖా గ్రంథాలయ అధికారిణి ఆర్. వసంతకుమారి మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానించారు. అలాగే వారోత్సవాల కార్యక్రమాలను వివరించారు.దీనిపై ఆమె మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన బాలల దినోత్సవం,15న పుస్తక ప్రదర్శన,16న గ్రంథాలయ ఉద్యమకా రులను స్మరించుట,17న కవి సమ్మేళనం,18న విద్యార్థులకు పోటీలు,19న దిశ చట్టం గురించి చర్చ మరియు 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించబడునని వివరించారు.అలాగే గ్రంథాలయ పుస్తకాలు తీసుకెళ్ళి చాలా రోజులుగా తిరిగి ఇవ్వని వారు వారం రోజులలో తిరిగి ఇచ్చినచో వారికి ఆలస్య రుసుము నుండి మినహాయింపు ఉంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత కమీషనరు సహదేవ రావు, మదనపల్లె బెసెంట్ కళాశాల విశ్రాంత కరస్పాండెంట్ వై.ఎస్.ముని రత్నమయ్య,గొల్లపూడి తిరుపతి రావు,కథా రచయిత టీ.ఎస్. ఏ.కృష్ణమూర్తి,స్కౌట్స్ శకుంత లమ్మ,బండి రెడ్డెప్ప, వి.యం.నాగరాజ, లింగాల యుగంధరాచారి గ్రంథాలయ సిబ్బంది రామచంద్రులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** భవిష్యత్తుకు గ్యారెంటీ ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బద్వేల్ నియోజకవర్గం పోరు మామిళ్లలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కె విజయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగి ంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ చదువుకు గ్యారెంటీ ఒక ఏడాది 15 వేల రూపా యలు, ఆడబిడ్డ నిధి నుండి 18 సంవత్సరాల ప్రతి స్త్రీకి 1500 రూపాయలు ప్రతి నెల అందేటట్లు ,దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ప్రయాణము నిరుద్యోగులకు ప్రతినెలా3000నిరుద్యోగభృతి,ప్రతిరైతుకు 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికి మంచినీరు పేదలను సంపన్నులుగా చేసే కార్యక్రమం ఐదేళ్లలో కనీసం రెట్టింపదాయం పెంచే విధంగా, ఎటువంటి వివక్షులు లేని నిబంధనలు లేని తెలుగుదేశం పార్టీ నిజంగాను ప్రజల్లోకి తీసుకెళ్తన్నామని పేర్కొన్నారు అలాగే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోశన్న మాట్లాడుతూ చదువుకునే పిల్లలకి, ఆడబిడ్డలకిగౌరవం అందించే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీని ప్రజా సంక్షేమం కోసం చేయవలసిన అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తోందని అన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నగిరి భైరవ ప్రసాద్ శ్రీశైలం బోర్డు దేవస్థానం మాజీ మెంబర్ సీత వెంకటసుబ్బయ్య మండల తెలుగు యువత అధ్యక్షుడు సీతా బాలాజీ జనార్ధన్ బొజ్జ చిన్న మాజీ ఎంపీటీసీ సగిలి రవి దాసరపల్లిపొలుకమలాపురం ప్రభాకర్ రాజగోపాల్ కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగలకుంట్ల దానం గోపన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు ట్యాబులను సద్వినియోగం చేసుకోవాలి

డిజిటల్ విద్యావిధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత – సమగ్ర శిక్ష జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని మున్సిపల్ మైదానంలో దివ్యాంగ విద్యార్థులకు టాబుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సమగ్ర శిక్ష పథకాధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ట్యాబులు అందించడం మహాత్కార్యమన్నారు. వారికి విద్యను అందించే స్పెషల్ ఎడ్యుకేటర్స్, రిసోర్స్ పర్సన్ లు ముందుగా తాము సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని దృష్టి వినికిడి లోపాలు గల విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటు చేయాలన్నారు. తద్వారా దివ్యాంగులు సైతం తమ తమ నైపుణ్యాల వృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోగలరని తెలిపారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక విద్య యొక్క ప్రాధాన్యత విస్తృతమైన నేపథ్యంలో విభిన్న ప్రతిభావంతులు వెనుకబాటుతనానికి గురికావాల్సి వస్తుందన్నారు. సరైన పద్ధతుల్లో సాంకేతిక విద్యను వారికి అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగు నింపే అవకాశం కలుగు తుందన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసర మన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మరొక అతిథి విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ట్యాబులు ఇవ్వడం గొప్ప విషయమని విద్యార్థులకు తద్వారా ఎంతో మేలు జరుగుతుం దన్నారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త మిట్టా కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సాంకేతిక విద్య ప్రతి ఒక్కరికి అవసరంఅన్నారు.దివ్యాంగ విద్యార్థులు టాబులను ఉపయోగిం చుకొని తమ తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేటర్, రిసోర్స్ పర్సన్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# వైసీపీ శ్రేణులు బస్సు యాత్రకు తరలిరండి



సామాజిక బస్సుయాత్రపై సూచనలిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి నియోజకవర్గంలోనీ వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపు జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రకు తంబళ్లపల్లి నియోజకవర్గం నుండి వైకాపాశ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.గత 56 నెలల వైకాపా పాలనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫథకాలతో పాటు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరో మారు వారి ఆశీర్వాదం కోసం చేస్తున్న ఈ బస్సు యాత్ర ప్రతి వైకాపా కార్యకర్త విజయవంతం చేయడానికి కృషిచేయాలన్నారు.నియోజకవర్గంలోనిజడ్పీటీసీలు,ఎంపీపీలు, మండల కన్వీనర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్ బాల్ టీంకు మిట్స్ విద్యార్థుల ఎంపిక



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సివిల్ టి చివరి సంవత్సరం చదువుతున్న టి.ఏ.భరద్వాజ్ మరియు మూడవ సంవత్సరం చదువుతున్న ఏ.లక్ష్మి తనూజ జేఎన్టీయూ అనంతపూర్ ఇంటర్ యూనివర్సిటీ టీంకు తిరుపతి విద్యానికేతన్ కళాశాలలో నిర్వహించిన బాస్కెట్ బాల్‌సెలెక్షన్లలో ప్రతిభ కనపరిచి ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.కేరళ యూనివర్సిటీ కొట్టాయంలో పురుషుల పోటీలు బెంగళూరులోని జైన్ యూనివర్సిటీలో జరిగే మహిళల ఇంటర్ యూనివర్సిటీపోటీలలోఈవిద్యార్థులుపాల్గొంటారనిఆయన అన్నారు. ఎంపిక అయిన విద్యార్థులనుకళాశాలకరెస్పాండంట్‌డాక్టర్ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ఫిజికల్ డైరెక్టర్‌డాక్టర్దామోదరన్,అధ్యాపకులువిద్యార్థులుఅభినందనలు తెలియజేశారు.

# రైతులకు ఈ క్రాప్ ధ్రువీకరణ పత్రాలు

– రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ

– సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి

**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని గంగవరం,దేవరాజు పల్లి,, చిన్న చెప్పలి, ఎల్లారెడ్డిపల్లి రైతు భరోసా కేంద్రాలలో బుధవారం ఈ క్రాపు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి రైతులకు అందజేశారు, ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి ఏం సరస్వతి రైతు భరోసా కేంద్రాలను సందర్శించారు, అలాగే కమలాపురం మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఈ పంట నమోదు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రం పరిధిలో 2023 సంవత్సరం ఖరీఫ్ సీజన్ కు ఈ క్రాప్ నమోదు చేసుకున్న ప్రతి రైతు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి ఈక్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలని నరసింహారెడ్డి తెలిపారు, అలాగే ఆర్ బి కె సిబ్బంది తమ పరిధిలో ఈక్రాప్ చేసుకున్న రైతులకు తప్పనిసరిగా ఈ క్రాప్ పంట నమోదు ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పీ.దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటకృష్ణ మంజుల, సుప్రియ అయా గ్రామ రైతులు పాల్గొన్నారు..



# సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి

– జిల్లా వైకాపా క్రైస్తవ విభాగ చైర్మన్ బోనాసీ జాన్ బాబు పిలుపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజక వర్గం నందు చర్చ్ ఆఫ్ లివింగ్ గాడ్ లో క్రైస్తవ పాస్టర్లతో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నమయ్య జిల్లా వైయస్సార్ పార్టీ క్రైస్తవ విభాగ చైర్మన్ బోనాసీ జాన్ బాబు తెలిపారు.బుధవారం జరిగిన ఈ సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాటాడుతూ ఈనెల పదవ తేదీన జరగబోవు సామాజిక సాధికార బస్సు యాత్రలో క్రైస్తవులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా భారతదేశంలో మొదటిసారిగా క్రైస్తవ పాస్టర్లకు గౌరవేతనం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగ న్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జయప్రదం చేసిన విధంగానే,వై ఆంధ్రప్రదేశ్ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కూడా జయప్రదం చేయా లని పిలువు నిచ్చారు.జగనన్న సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీలకు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందని వెల్లడిం చారు.ఈ సమావేశానికి తంబళ్లపల్లి నియోజ కవర్గంలో బి.కొత్తకోట, ములకల చెరువు, బుర కాయలకోట,పెద్దమండ్యం మండలాల్లోని వివిధ గ్రామాల నుండి పాస్టర్లు పాల్గొన్నారు. క్రైస్తవులు సమాధుల తోటకు స్థలం కేటాయిం చడం కోసం మూడవ విడత గౌరవ వేతనం కోసం దరఖాస్తులు స్వీకరిం చడం జరుగుతుందని కావున క్రైస్తవులు పాస్టర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవ డమే కాకుండా వైయస్సార్సిపి పార్టీని బలపర చాలని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ సభ్యులుగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, తంబళ్లపల్లి నియోజక వర్గం శాసనసభ్యులుగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ సుధాకర్,పాస్టర్ బెంజిమెన్, పాస్టర్ ఇజ్రాయిల్, పాస్టర్ గోపాల్,పాస్టర్ రెడ్డి శేఖర్,పాస్టర్ దివాకర్, పాస్టర్ సుబ్రమణ్యం,పాస్టర్ చిన్నప్ప,పాస్టర్ గాబ్రి యల్, పాస్టర్ పాల్,పాస్టర్ రవి,పాస్టర్ శ్రీనివా సులు, పాస్టర్ నారాయణ, పాస్టర్ రామకృష్ణ, పాస్టర్ బయ్యా రెడ్డి,పాస్టర్ సామ్యూల్,పాస్టర్ జాన్ వెస్లీ,పాస్టర్ జాన్ సీనాలు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం...




**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలలో బుధవారం ఏ ఎస్ ఎఫ్, ఏఐవైఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో కడప ఉక్కు కర్మాగారం ను త్వరితగతిన నిర్మించాలని,విశాఖ ఉక్కు కర్మాగారం ను ప్రవేట్ పరం చేయాలనే నిర్ణయాన్ని బీజేపి ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలనే డిమాండ్లతో విద్యార్థి,యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర బంద్ జయప్రదం అయినట్టు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు గణేష్,సిపిఐ మండల నాయకులు అంజినప్ప,కార్యదర్శి ఆనంద్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 22 వేల ఎకరాల్లో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారంలో దాదాపు వేలమంది ఉపాధి పొందు తున్నారని కర్మాగారానికి దాదాపు 23 వేలమంది రైతులు అప్పట్లో వారి భూములను ఫాక్టరీ కోసం యిచ్చారు అని, దాదాపు 60 మంది ప్రాణ త్యాగాలు చేశారని,30 మంది ప్రజా ప్రతినిధులు అప్పట్లో కర్మాగార నిర్మాణం కోసం తమ పార్టీ పదవులకు రాజీనామాలు చేశారని, ఇంతటి త్యాగాలతో నిర్మితమైన చారిత్రాత్మక కర్మాగారాన్ని ప్రైవేట్ కంపెనీలకు అప్పజెప్పి తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని, కావునా వెంటనే కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కడప ఉక్కు కర్మాగారం ను త్వరితగతిన నిర్మించాలని ఏళ్ళ తరబడి ఉద్యమాలు చేస్తున్నా పాలకులు పట్టించుకొనే పరిస్థితుల్లో లే రని, ఎవరు అధికా రంలోకి వచ్చినా శిలా ఫలకాలతోనే సరిపెడు తున్నరు గానీ, ఫ్యాక్టరీ నిర్మాణము కోసం ఏ మాత్రం పాటుపడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, యువజనలు, మేధావులు,కార్మికులు బంద్ కు తమ మద్దతు ప్రకటించి బంద్ విజయవంతానికి కృషి చేయడం జరిగిందన్నారు. కావునా యిప్పటికయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ఈ పరిశ్రమల అభివృద్ధికి పాటుపడి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# టిడిపిలో 20 కుటుంబాలు చేరిక



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పెద్దముడియం మండలంలో మేడిదిన్నె గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెలుగు దేశం కండువా వేసుకొని టిడిపిలో చేరారు బుధ వారం స్థానికజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్దముడియం మండలం మేడిదిన్నె గ్రామానికి చెందిన 20 కుటుంబాలను కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిం చిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ నాయకులకు వెన్నంటే ఉంటానన్నారు. పాత, కొత్త కలయికతో రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వేస్తామన్నారు. రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావడం ఖాయం అన్నారు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసునని అందుకు తెలుగు దేశం పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ ఆదరించాలని కోరారు పార్టీలో చేరిన వారు ఋషికేశవరెడ్డి, వెంకటేష్, పెద్దయ్య, సురేంద్రబాబు, పాపన్న, చిన్న పెద్దయ్య, నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో చిన్నపశు పుల శ్రీనివాసులు రెడ్డి, భూసిరెడ్డి, శ్రీనివాసులు, రాజు, వల్లి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఐసిఆంపిలకు శిక్షణ తరగతులు



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం లింగాల వైయస్సార్ క్రాంతి పదం ఆఫీస్ నందు స్టేట్ సీనియర్ కన్సల్టెంట్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూప్రకృతి వ్యవసాయం విస్తరణ విభాగంలో మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ నుంచి ఒక కార్యకర్తను నియమించడం జరిగింది. ఆ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో అమలవుతున్న విభిన్న రకాలపద్ధతులు రైతులతో చేయిస్తున్న పద్ధతులలో%సా% గ్రేడు మోడల్స్, ఏటీఎం మోడల్స్, డిపిఎం మోడల్స్ పై అచోమెం టునుఅడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించివిభిన్న పద్ధతుల్లో వినూత్నమైన పద్ధతులను రైతులలో అవగాహన కలిగించి ఎలాంటి రసాయనాలు వాడకుండా మన దగ్గర దొరికే ఆవుపేడ, మూత్రం మన పరిసరాల్లో దొరికే ఆకులతో కషాయాలు ద్రావణాలు చేసుకుని రైతులుపంటలు పండించేలా, ఏక పంట లేకుండా పలుపంటల విధానంలో రైతులతో చేయించాలని తక్కువపెట్టుబడిఅధికదిగుబడులు వచ్చేలా చూడా లని ఈ మండలం మోడల్ మండలంగా గుర్తించబడింది అని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఆయన తెలియజేశారు. అడిషనల్ డీపీఎం వసంతకుమారి మాట్లాడుతూ ప్రతి మహిళా సం ఘంలో ప్రతి మహిళ కూడా ఇంటిదగ్గర కిచెన్ గార్డెన్స్ వేసుకొని ఏలాంటి పురుగు మందులు లేకుండా మంచి కూరగాయలు ఆకుకూరలు తినాలని తినాలి అంటే మీరు ప్రతి ఒక్కరికి వేయిం చాలని సిబ్బందితో అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్, కృష్ణ య్య, జయనాయక్, యామిని లత, పార్మర్ సైన్సిసి ట్ నీలావతి, జగన్, ఇంట్రనల్ కమ్యూనిటీ రిసోస్ పర్సన్స్ హాజరు కావడం జరిగింది.

# మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం మన్నూరు గ్రామంలో జనసేన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో ఈరోజు 122వ రోజు పవనన్న ప్రజా బాటకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలిశెట్టి జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి జనసేన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్య పంతులు చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేతకు పవన్ కళ్యాణ్ కు ఓట్లు వేసి జనసేన పార్టీని అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు గుండా రాజకీయాలు దోపిడీలు చేస్తూ వైకాపా పాలన కొనసాగుతుందని తెలిపారు ఎదురు తిరిగిన వారిపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని నానా రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారని వివరించారు.ఈసారి మళ్లీజగనే అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతకలేరని వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు భాస్కర్ పంతులు ,శ్రీనివాసులు, కొత్తూరు వీరయ్య ఆచారి ,గోపి, నారా కిషోర్ ,చౌడయ్య, గోవర్ధన్ ఆచారి, వెంకటసుబ్బయ్య జనసేన వీర మహిళలు జడ్డ శిరీష, మాధవి ,తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకుడ్రాయింగ్ పోటీలు...



**కాశినాయన,మేజర్‌న్యూస్ :** నవంబరునెల11న జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోనిరెడ్డి కొట్టాల ప్రాథమి కోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రధానోపా ధ్యాయులు రవీంద్రబాబు ఆధ్వర్యం లో జరిగిన ఈ చిత్రలేఖనం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. సేవ్ గర్ల్ చైల్డ్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన అంశాలపై విద్యార్థులు చిత్రాలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, హెచ్ఎం రవీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించా మన్నారు. విజేతలకు జాతీయ విద్యా దినోత్సవం అయిన నవంబర్ 11వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, విజయలక్ష్మిసురేష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు షైక్ గౌస్ బాషా ఎంపీక

**చెన్నూరు మేజర్‌న్యూస్:** అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు వైఎస్ఆర్ కడపజిల్లా నుండి చెన్నూరు మండలం బలసింగాయపల్లి సచివాల యంలో డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న షైక్ గౌస్ బాషా ఎంపిక అవ్వడం జరిగింది. షైక్ గౌస్ బాషా 2004వ సంవత్సరంలో జరిగిన అండర్ 16 జాతీయ హాకీలో, 2009వ సంవత్సరంలో అండర్-21 జాతీయ హాకీ ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించారు. 2012వ జరిగిన జాతీయ విశ్వవిద్యాలయ క్రీడలలో జేయన్టీయూ అనంతపూర్ తరపున హాకీ టీం కెప్టెన్ గా వ్యవహరించారు.2021-22 లో హర్యానాలో జరిగిన అల్ ఇండియా సివిల్ సర్వీసెస్ కు ఎంపిక అయ్యారు.ఇప్పుడు 2023-2024 గాను జిల్లా నుండి హాకీ జట్టులో స్థానం సంపాదించుకుని జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికఅవ్వడం పట్ల చెన్నూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్ర హ్మణ్యంశర్మ,ఈఓపిఆర్డీసురేష్‌బాబు,పంచాయతీ కార్యదర్శి సుబ్ర హ్మణ్యంలు హర్షంవ్యక్తంచేశారు.ఇతర మండల స్థాయి అధికారులు,సచివాలయ ఉద్యోగులు కుటుంబ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు.





# దాతృత్వ సేవలు మరవలేనివి...

## ఎఫ్సీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత టామ్ దంపతులు

**కలసపాడు మేజర్‌న్యూస్** : కలసపాడు "మదర్ తెరిసా చెప్పినట్లు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సంకల్పంతో మానవసేవే మాధవసేవ" అనే నినాదంతో ముందుకు వచ్చి తమ దాతృత్వ సేవను, సమాజానికి పంచి ఇచ్చేందుకు కంకణం కట్టుకున్న ( ఎఫ్ సి ఎన్ )ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ వ్యవ స్థాపకులైన డాక్టర్ గీతా టామ్ ఎప్పుడు మరవ లేమని, ఫాదర్ స్లివా అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాతృత్వ గుణం, అన్ని గుణా లు లేక గొప్ప గుణమని, అది నూటికి కోటికి ఎవరికో ఒకరికి ఉంటుందని, ఆ గుణం మన తామస్ రెడ్డి గీతాలు ఉండడం ఎంతో ఆనందదాయకమని ఆయన అన్నారు. ఎఫ్ సి ఎన్ స్థాపించినప్పటి నుండి ఇంతవరకు నిరంతరం కృషి చేస్తూ ఎడతెరిపి లేకుండా కష్టపడుతూ, ఈరోజు 100 మంది కండర హీనత కలిగిన వారికి మేము సైతం అంటూ పదివేల రూపాయలను వారి అకౌంట్లో వేయడమే కాకుండా, ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు విలువచేసే, దుస్తులు ,బెడ్షీట్లు, ప్లేట్లు, టీ షర్టు, టవల్స్, కాస్మెటిక్ ఐటమ్స్, ఇలా అనేక రకాల వస్తువులతో వారిని ఆనందింప చేశారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం ఉంటుందని, కనుక ఎవరైనా సహాయం చేసే దాతలు వీరిని దృష్టిలో ఉంచుకొని తమ వంతు సహాయం చేసి పుణ్యం కట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు డాక్టర్ గీత, థామస్ రెడ్డి, ఫర్నిత ,శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, ఎఫ్సీ ఎన్ కుటుంబ సభ్యులు, వాలంటీర్లు, స్పాన్సర్ స్టూడెంట్స్, తదితరులు పాల్గొన్నారు.



# ఆయుర్వేద జీవనశైలిపై విద్యార్థులకు అవగాహన



**కురబలకోట,మేజర్‌న్యూస్** : నవంబర్ 10న ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,అంగళ్లునందు ఆయుర్వేద జీవనశైలిపై విద్యార్థులకు అవగాహన తరగతులు,చైతన్య ర్యాలీ నిర్వహించడం జరిగిందని అంగళ్లు ఆయుర్వేద సబ్ సెంటర్ డాక్టర్ నాగజ్యోతి తెలిపారు.ఇందులో భాగంగా బుధవారం కురబలకోట మం డలం,తెట్టు పంచాయతీ జెడ్పీపీ స్కూల్ నందు మరియు యనుములవారిపల్లె ఎంపీపీ స్కూల్ నందు యోగా తరగతులు నిర్వహించి ప్రజలకు అవసరమైన ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు.అదేవిధంగా అంగళ్ళు కురబలకోటలో ప్రభుత్వ అధికారులకు సిబ్బందికి ఆయుర్వేదం యొక్క గొప్పతనం,ఆధునిక జీవన శైలిలో ఆయుర్వేద మందులు వినియోగించడం వలన కలిగే ప్రయోజనాలను ఎంపీడీఓ,పంచాయతీ కార్యదర్శులు,వాలంటీర్లకుఅవగాహనకార్యక్రమంనిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలోయోగాశిక్షకులుఎన్.సుధాకర్,నాగమణి,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమానికి పెద్ద పీట



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** టిడిపి అధికారంలోకి వస్తే మహిళా సంక్షేమా నికి పెద్ద పీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. బుధ వారం కొత్తపల్లె పంచాయితీ వివేకానంద కాలనిలో 8వ రోజు బాబుషూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చే సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోలో మహిళలకు పెద్దపీట వేసిందని అన్ని విధాలుగా మహిళల లబ్ధికి ముందుండేది తెలుగుదేశంపార్టీ అని వివరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు చిట్టిబొయినా గంగాధర్, శివ, రమణ, బత్తల శ్రీను, తాటి సుధాకర్, కొల్లిబోయిన బాలచంద్ర, గొర్ల రమణ, రామ చంద్రుడు, వెంకటేష్, శ్రీనాథ్,గంగరాజు, రఫీ, కమాల్ బాషా పాల్గొన్నారు.

# జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి నియోజకవర్గం రాయచోటి టౌన్ మాసాపేట విద్యార్థి నవంబర్ 4 నుండి 6 వరకు ఒంగోలులో పివిఆర్ గ్రౌండ్ నందు నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ పోటీల యందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థి పి మహీధర్ మంచి ప్రతిభ కనబరిచి రాజస్థాన్ రాష్ట్రంలో బికనూర జిల్లా నందు జరుగు జాతీయస్థాయి సాఫ్ట్బాల్ క్రీడకు ఎంపికయ్యాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్ శివకుమార్ రెడ్డి విద్యార్థిని అభినందించాడు విద్యార్థులను జాతీయస్థాయి ఎంపిక కావడానికి కృషి చేసినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు ఏ జగదీశ్వరయ్య మనోహర్ రెడ్డి పాఠశాల సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ సందర్భంగా అభినందించారు.

# టు వీలర్ స్పేర్స్, సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మండపల్లి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పీసీఆర్ విఐసి టు వీలర్ స్పేర్స్, సేల్స్ సర్వీసింగ్ సెంటర్ మేనేజర్ సగబాల ప్రశాంత్ ఆహ్వానం మేరకు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి ఆయన మాట్లాడుతూ నాణ్యమైన టూ వీలర్స్ విక్రయిస్తూ కస్టమర్లకు మంచి సర్వీసింగ్ అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోమండిపల్లిరాంప్రసాద్ రెడ్డిని వారు ఘనంగా సన్మానించారు. మండిపల్లి అభిమానులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

# బీఎస్ఎన్ఎల్ 4జి సేవలు మరింత విస్తృతం చేయడమే లక్ష్యం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బీఎస్ఎన్ఎల్ 4జి సేవలను విస్తృతం చేయడమే లక్ష్యమని పీజీఎం సి.అమరేంద్ర రెడ్డి స్పష్టం చేశారు.మదనపల్లె పట్టణంలోని స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సి.అమరేంద్ర రెడ్డి మాట్లాడుతూ బీఎస్ఎన్ఎల్ అతి త్వరలో జిల్లావ్యాప్తంగా 4జీ శాటురేషన్ ప్రాజెక్ట్ గవర్నమేంట్ ఆఫ్ ఇండియా సహకారంతో 113 4జీ టవర్లను మారుమూల గ్రామాలకు విస్తరిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇంకా అదనంగా 10 4జి టవర్లు అదనంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలియచేశారు. బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు కుడా మారుమూల ప్రాంతాల్లో కూడా విస్తృతంగా వ్యాప్తి చెందుతున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా ఇప్పటి వరకు 650 పంచాయతీలకు వ్యాప్తి చెందుతున్నట్లు తెలియచేయడమైంది. జిల్లా వ్యాప్తంగా 30 వేలకు పైచిలుక కనెక్షన్లు పనిచేస్తున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో డీజీఎం వెంకబ రావు,ఏజీఎమ్ లలిత,డీఈ చలపతి బీఎస్ఎన్ఎల్ సిబ్బంది,బీఎస్ఎన్ఎల్ ఫ్రాంఛైజీస్ బీఎస్ఎన్ఎల్ టిప్ మిత్రులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు కోవరంగుట్ట పల్లి ఉన్నంతపాఠశాల విద్యార్థినిలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** ఒంగోలు లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎస్. జి. ఎఫ్ అండర్ -17 సాఫ్టబాల్ పోటీలలో కడప జిల్లా తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింహాద్రిపురం మండలం కోవరంగుట్ట పల్లి విద్యార్థులు తరుణ్, అభివర్ధన్, సల్మా, షాహిరూన్ వీర నారాయణమ్మ పాల్గొన్నారు. కడప జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానం, బాలికల జట్టు ద్వితీయ స్థానం స్థానం సాధించారు. వీరిలో ప్రతిభ కనపరచిన వీర నారాయణమ్మ మరియు సల్మా రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మి రమణమ్మ , పి. డి. జేసునాథరెడ్డి, ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు అధ్యాపకురాలు పాల్గొన్నారు

# లింగాల మండలంలో సర్వసభ్య సమావేశాలు





**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో ఎంపీడీవో ఆఫీసులో సర్వసభ్య సమావేశాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంపీపీ అలవలపాటి రమాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మనకెన్నో ఆదర్శగా ఆదర్శాలుగా నిలిచాయి అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటి వెలుగు సంబంధించిన వారుని తప్పకుండా పుష్పగిరి వారి బస్సు వస్తుంది తప్పకుండా మన గ్రామాల నుంచి ఎవరైనా ఉంటే పంపించాలన్నారు ఉచితంగా వైద్యం చేసి మళ్లీ లింగాల మండలానికి బస్సు సౌకర్యం పంపిస్తామన్నారు. ఎంపీడీవో సురేంద్రనాథ్ మాట్లాడుతూ హౌసింగ్ బిల్లులు కానీ సిమెంట్ రోడ్డు వర్కులు గాని ఆర్డబ్ల్యు వర్కులు గాని ఏమైనా వర్కులు ఉన్న డిసెంబర్ ఆఖరి లోగ పనులు చేసి బిల్లులు పెట్టుకోవాలని వారు వివరించారు. అలాగే గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉన్న త్వరలో పరిష్కరిస్తామని ఆయన అన్నారు.డాక్టర్ సుభాషిని మాట్లాడుతూ కార్యక్రమం వల్ల ప్రతి పేదవాడికి వైద్యం అందించారని అక్కడ కాని వైద్యం ఇతర హాస్పిటల్కు రెఫర్ చేసి ఉంచామని త్వరలో ఆ హాస్పిటలకు పంపించేలా చూస్తున్నామని ఆమె తెలియజేశారు.తాసిల్దార్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎలక్షన్ మూమెంట్ దగ్గరపడుతుందికావునఓటర్ లిస్టును చూసుకొని వారి పేర్లు ఉన్నాయా లేవా ఎవరైనా ఎక్కించేవారు ఉన్నారా చూసుకొని ఎక్కించేవారు ఉంటే మా వద్దకు పంపితే మేము ఎక్కిస్తామని ఆయన అన్నారు.అలాగే రెవిన్యూ సమస్యలు ఏమైనా ఉన్నా మా దృష్టికి తెస్తే వారి సమస్య పరిష్కరిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయిఅధికారులు పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు



**కొండాపురం మేజర్‌న్యూస్ :** కొండాపురం శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించ నున్నట్లు బుధ వారం గ్రంథాలయాధికారి ఎం.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగ ంగా పాఠశాలల విద్యా ర్థులకు వ్యాసరచన, చిత్రలేఖనంతో పాటు వివిధ పోటీలను నిర్వహించి వారోత్సవాల ముగింపు రోజుబహుమతులుఅందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొనదలచిన విద్యార్థులు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమమే ఎస్టీయు ధ్యేయం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ,విద్యారంగ సంక్షేమంలో ఎస్టీయు పాత్ర ఎనలేనిదని ఎస్టీయు రాష్ట్ర మాజీ ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మైదుకూరులోని ఎంఇవో ఆఫీసు ఆవరణలో రీజనల్ కన్వీనర్ బి.కె.సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్టీయు 77వ వార్షికకౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రఘునాథరెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి పూర్వమే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఆవిర్భవించిన సంఘం ఎస్టీయు అని తెలిపారు.ఎన్నో చారిత్రక ఉద్యమాలకు సారథ్యం వహించి,ముందుండినడిపించిన సంఘమనీ, ఉపాధ్యాయలోకం ప్రస్తుతం పొందుతున్న సౌలభ్యాల సాధనలో ఎస్టీయు చేసిన కృషి ఎంతైనాకొనియాడదగినదన్నారు. రీగ్రూపింగ్ పేస్కేల్స్,ఇంక్రిమెంట్లు, డిఎ,హెచ్ఆర్ఎ, ఎఎయస్, పదోన్నతుల సాధనలో ఎస్టీయు ముందుండి నడిపిన పోరాటాలతోనే సాధ్య మైందన్నారు.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.రమణారెడ్డి,వై.వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో చర్చలు, పోరాటాల ద్వారా సాధించుకున్న ప్రయోజ నాలకు నేటి ప్రభు త్వాలు తూట్లు పొడిచే విధంగా వ్యవహరిం చడం అన్యాయమ న్నారు.అనేక సందర్భాల లో అధికారంలోకి వచ్చిన వెంటనే సిపియస్ ను రద్దు చేసి,ఓపియస్ ను అమలు చేస్తా మని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మాట మార్చి,ప్రత్యా మ్నాయంగా జిపియస్ ను అమలు చేస్తామనడం అన్యాయమన్నారు.గత పీఆర్సీ డిఎ బకాయిలు చెల్లించ కుండా, తిరిగి పన్నెండో పీఆర్సీ వేస్తామనడం హాస్యాస్పద మన్నారు.పీఆర్సీ విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే ఓపియస్ ను అమలు చేయడంతో పాటు,45 శాతం మధ్యంతరభృతి ప్రకటించాలని, పద కొండో పీఆర్సీ మరియు డిఎ బకాయిలతో పాటు పెండింగులో ఉన్న జడ్పీపిఎఫ్, ఎపిజి ఎల్ఐ బిల్లులను చెల్లించాలన్నారు.అదే విధంగా ప్రాథమిక విద్యకు ప్రమాదకారిగా పరిణ మించిన పాఠశాలల విలీనప్రక్రియను ఉపసంహరిం చుకుని ప్రభుత్వవిద్యను పరిరక్షించాల న్నారు.వెంటనే జి.వో.నెంబరు117ను రద్దుచేయాల న్నారు. సమస్యల పరి ష్కారంలో ఇదే వైఖరి కొనసాగితే రాబోవు ఎన్నికలలో తగు మూల్యం చెల్లించక తప్పద న్నారు. తదనంతరం మైదుకూరు,దువ్వూరు మండలశాఖలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకో వడమైనది.ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖాధికారులు పద్మలత, నరహరిశర్మ,రాష్ట్ర నాయకులుబి.బాలరాజు,సి.రామ చంద్రారెడ్డి, పాలకొం డయ్య, సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు మల్లే శ్వరరెడ్డి, రమేష్, వీరారెడ్డి, కోకన్వీనర్ నాగేంద్ర, మండల బాధ్యులు రాజు,రవికుమార్‌రెడ్డి,రమణయ్య, మహమ్మద్ జాన్, ఈశ్వరయ్య తదితర కార్యవర్గ సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజనల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## తంబళ్లపల్లె ఏపిడిగా మధుబాబు బాధ్యతలు

**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె ఏపిడిగా మధుబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. తంబళ్లపల్లె ఏపిడిగా పనిచేస్తున్న నంద కుమార్ రెడ్డి బదిలీపై కలికిరికి వెళ్లారు. కలికిరి ఏపిడిగా పనిచేస్తున్న మధుబాబు బదిలీపై వచ్చే బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె క్లస్టర్ పరిధిలో ఉపాధి కూలీలకు పని కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరికి బిల్లులు అందే విధంగా సకాలంలో చర్యలు తీసుకున్నాను అన్నారు. అంతేకాకుండా అడిగిన ప్రతి కూలికి పని కల్పించే విధంగా తమ సిబ్బందికి తగిన సూచనలు సలహాలు ఇస్తానని తెలిపారు.

## 45 కుటుంబాలు వైఎస్ఆర్సిపిలో చేరిక



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండలంలోని కలమల్ల గ్రామంలోని 45 కుటుంబాలు బుధవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీ కండువా కప్పుకున్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందించడంలో ముందు వరుసలో ఉన్నారని, ఆయన చేసే ప్రతి ఒక సంక్షేమం పేదవాడికి అండగా ఉండి, ప్రతిఫలాన్ని ఆశించకుండా సంక్షేమ ఫలాలను అందించడమే ధ్యేయంగా ఉన్నాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పలువురు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## బిహార్ సిఎం నితిశ్ కూమార్ యాదవ్ చిత్రాపటానికి పాలాభిషేకం

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరం పాత బస్టాండ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే సర్కిల్లో (ఆంధ్రప్రదేశ్)బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో (ఆంధ్రప్రదేశ్) బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుడం రెడ్డి బాబు బీహార్ సీఎం నితీష్ కుమార్ యాదవ్ కు పాలాభిషేకం చేసి నినాదాలు చేసి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించ దగ్గ రోజుబీసీ ల కుల జనగణన ను మొదటి సరిగా చేసిన దమ్మున్న ముఖ్యమంత్రి బీహార్ నితీష్ కుమార్ యాదవ్ అని కొని యాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రులు చేయలేదన్నారు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు బీసీలనుమోసంచేస్తు, ప్రతి5సంవత్సరాలకు ఒక కులగణన చేపట్టమని అసెంబ్లీలో తీర్మానం చేసేశాం, కేంద్రానికి పంపేశాం అని గొప్పలు చెప్పే వారు తామే కులగణన చేపట్టి బీసీలకు జనాభా దామాషాగా రిజర్వే షన్లు ఎందుకు పెంచలేదో జవాబివ్వండి. బీహార్ లో వీలైంది తెలుగు రాష్ట్రాల్లో నో మిగతా రాష్ట్రాలలోనూ ఎందుకు వీలు కాలేదు? చేయాలనే చిత్తశుద్ధి లేదని అర్థమౌతోంది. ఈ ఎన్నికల లోపు చేసి, జనాభా దామాషాగా రిజర్వేషన్ ఇస్తూ అమలైతేనే విశ్వసిస్తాం తప్ప ప్రకటనలతో నమ్మే ప్రసక్తే లేదు. జనాభా దామాషాగా చట్టసభల్లో వాటా ఇస్తే తప్ప ఆమోదయోగ్యం కాదు మేమెంతో మాకంత ఇదే మా నినాదం. ఇదే మా లక్ష్యం,ఇటే మా పోరాటం ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు.వీరభాస్కర్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులుయన్‌మణిబాబు,ఉద్యోగ సంఘాల నాయకులు బాలాజీ, వంశీ,శివ, తదితరులు పాల్గొన్నారు.



## జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందిస్తున్న నాయి బ్రాహ్మణులు..

**కడప మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నాయి బ్రాహ్మణులు (వాయిద్య కళాకారులు) చాలామంది ఉన్నారు. కడప నగర పరిసర ప్రాంతాల్లో ఒక ఎకరా స్థలం కేటాయించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగువగడ్డ రంగయ్య, ఉపాధ్యక్షులు వెంకటరత్నం, కోటపాటి రమణ లు బుధవారం జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులు తమ తమ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జిల్లా వాయిద్య సంఘం ఆధ్వర్యములో కడప జిల్లాకు సంబంధించి వాయిద్య కళాశాల ఏర్పాటుచేస్తూ అందుకొరకు కడప పరిసరాలలో ఒక ఎకరం స్థలం కేటాయించాలని జాయింట్ కలెక్టర్‌ను కోరమన్నారు. కళాశాల ఏర్పాటువలన వాయిద్య వృత్తులయందు శిక్షణ ఏర్పాటు చేసి కళలు అంతరిం చిపోకుండా తమరు మా యందు దయవుంచి స్థలంకేటాయించవలసిందిగా కడప జిల్లా నాయిబ్రాహ్మణ వాయిద్య కళాకారుల సంఘం తరుపున జాయింట్ కలెక్టర్ ను వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాయిద్య కళాకారుల ప్రధాన కార్యదర్శి. ఎగువగడ్డ రంగయ్య. పాల్గొన్నారు



## కామన్ స్కూలు విధానాని అమలు చేయాలి




**కె.వి.పల్లి మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల నుండి బయట పడుటానికి కామన్ స్కూలు విదానం ఒక్కటె మార్గమని అన్నమయ్య జిల్లా యుటిఎఫ్‌ప్రధాన కార్యదర్శి జబీర్, ట్రజరర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. జి. కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన విద్యాసదస్సులో వారు మాటాడుతూ117 జీవో ద్వారా ఆరురకాల స్కూళ్లను ప్రవేశ పెట్టిన దాని వలన ప్రాథమిక విద్య బాగా దెబ్బతిన్నదని, పోస్టులు 30 వేల కు పైగా రద్దు అయినాయని 14 వేలకు పైగా ఏకోపాధ్యాయ పాఠశాలగా మిగిలి పోయాయని అన్నారు. ప్రభుత్వం కామన్ స్కూలు విధానం అములు చేసి విద్యావ్యస్థను చక్కదిద్దాలని అన్నారు వ పి ఆర్ సి బకాయిలను , అరియార్సరెండర్ లీవ్ బకాయిలను విడుదల చేయాలని ఆ సంఘ అసోసియేట్ అధ్యక్షులు శివారెడ్డి మా మాజీ చిత్తూరు జిల్లా గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణ డిమాండ్ చేశారు 12వ పిఆర్సి లోపు 12% ఐ ఆర్ ప్రకటించాలని అన్నారు ఉపాధ్యాయులను ఒత్తిడి గురి చేస్తున్న యాప్ ల భారాన్ని తగ్గించాలని జిల్లా కార్యదర్శి అక్రమ్ భాష గౌరవకార్యదర్శి రమేష్ రెడ్డి అధ్యక్షులు వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమం అనంతరం కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి .

## జిల్లా ఎస్పీని ఆశ్రయించిన ప్రేమ జంట



**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ కార్యాలయంలోని దిశ పోలీస్ స్టేషన్ రక్షణ కోసం ఓ ప్రేమ జంట ఆశ్రయించిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది వివరాలుఇలాఉన్నాయి .రామాపురం మండలం సరస్వతి పల్లి హరిజనవాడకు చెందిన మేకల వెంకటేశ్వరమ్మ బాలిపోగు సదాశివం రెండు సంవ త్సరాలుగా ప్రేమిం చుకుంటున్నారు. వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్ళిపోయి ప్రొద్దుటూరు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వివాహం చేసుకొని రక్షణ కోసం అన్నమయ్య జిల్లా ఎస్పీని ఆశ్రయించగా జిల్లా ఎస్పీ సీఎం పర్యటన బందోబస్తులో బిజీగా ఉండడం వల్ల దిశ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఇరువురి తల్లిదండ్రులకు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ప్రేమికులను కలిపారు . ఇరువురి తల్లిదండ్రులు కలిసి కలెక్టరేట్ దగ్గర ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో పూల దండలు మార్పించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు బంధుమిత్రులు హాజరయ్యారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ మృతికి ఎమ్మెల్యే సంతాపం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం మంగళంపల్లి గ్రామానికి చెందిన పత్తూరు వెంకట సుబ్బయ్య ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గాపని చేస్తూ గుండెపోటుతో మృతి చెందాడు.ఈ సమాచారం తెలుసుకున్న రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతిడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబానికి చెందిన పత్తూరి వెంకటసుబ్బయ్య మృతి చెందడం అత్యంత బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు .అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కారూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, ఆయన తనయుడు సాయి వికాస్ రెడ్డిలు మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఎంపిడీవో విజయ రావు, ఉపాధి హామీ పని సిబ్బంది, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**పీలేరు మేజర్‌న్యూస్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా , కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్‌కు పిలుపునివ్వడంతో పీలేరు పట్టణంలో ప్రైవేటు విద్యాసంస్థలు ముందస్తుగా సెలవు ప్రకటించడం జరిగింది ప్రభుత్వ విద్యా సంస్థలు తరగతులు బహిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో 72 మంది కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేలు ఏడు మంది ఎంపీలు రాజీనామాలు చేసి 32 మంది విద్యార్థుల బలిదానాలతో దా దాపు 25 గ్రామాల ప్రజల స్వచ్ఛం దంగా 25వేల ఎకరాలు భూములు ఇచ్చి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదానికి , జిందాల్‌కు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నడంతో అక్కడ పనిచేస్తున్నటువంటి కార్మికులు రిలే నిరాహార దీక్షలు నేటితో 1000 రోజులు పూర్తయిన సంద ర్భంగా వారికి సంఘీ భావంగా ఈ యొక్క బంద్ నిర్వహి స్తున్నామని వారు అన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి , ప్రతిపక్షంలో ఉన్న, టిడిపి జనసేన, మూడు పార్టీలుకూడా బిజెపి పార్టీ కొమ్ము కాస్తూ రాష్ట్ర ప్రయోజనాలు పక్కన పెట్టే పరిస్థితి ఉంద న్నారు కేంద్రాన్ని ప్రశ్నించాలంటే వీళ్ళ ప్యాంట్లు తడుపుకునే పరిస్థితి కొనసాగుతా ఉందన్నారు కేంద్రం విభజన హామీలు అమలు చేయకుండా ఉన్నా కూడా నోరు మెదపలేని పరిస్థితుల్లో ఈ పార్టీలు ఉన్నాయన్నారు అదేవిధంగా గడిచిన పది సంవత్సరాల కాలంగా కడప ఉక్కు పరిశ్రమకు శం కుస్థాపన జరుగుతున్నప్పటికీ ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదన్నారు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే వేలాదిమందికి ఉద్యోగాలు పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి దొరుకుతుం దన్నారు వెంటనే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదలచేస్తూకడపస్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిం చాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివిఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులుబద్దెభానుప్రకాష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అభిరామ్ నాయకులు కిరణ్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో గ్రంథాలయ వార్షికోత్సవాలు

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవాలు అన్ని శాఖ గ్రంథాలయాల్లో 14/112023 నుండి 20/11/2023 వరకు నిర్వహిస్తున్నామన్నారు. లింగాల మండలం గ్రంథాలయ అధికారి జయమ్మ మాట్లాడుతూ ఈ వార్షికోత్సవాలు 1988 వ సంవ త్సరం నుండి జాతీయ గ్రంథాలయ వార్షికోత్స వాలను విధిగా క్రమం తప్పకుండా నవంబర్ 14 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాలలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవం జరిపిస్తున్నామన్నారు. ఈ వార్షికోత్సవాలలో ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా గ్రంథాలయ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయుట, గ్రంథాలయ అభివృద్ధికి ప్రజల సహకారము కోరుట సంపూర్ణ అక్షరాస్యత ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయుట, గ్రంథాల యాలలో సభ్యత్వం పెంచుట, ఈ క్రింద తెలిపిన కార్యక్రమాలను అన్ని శాఖ గ్రంథాలయాలలో జరిపిస్తున్నారన్నారు. 14/112023 జాతీయ గ్రంథాలయ వార్షికోత్సవ ప్రారంభం వేడుకలు పిల్లల దినోత్సవం 15/112023 పుస్తక ప్రదర్శన ప్రతిరోజు డ్రగ్స్ పై అవగాహన పుస్తకాలు చదివిం చడం 16/11/2023 ప్రముఖులకు నివాళులర్పిం చడం డాక్టర్ ఎస్సార్ రంగనాథం పాతూరి నాగ భూషణం అయ్యంకి వెంకట రమణయ్య వంటి ఉద్యమ వ్యక్తులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు తదితరులకు నివాళులు 17/112023 రచయితల సందేశాలు సెమినార్ల, కవి సమ్మేళనాలు 18/11/2023 విద్యార్థిని విద్యార్థులకు వ్యాచారచనక్రీడలుచిత్రలేఖనమువకృత్వక్విజ్ పోటీలు నిర్వహించుట 19/11/2023 దిశా చట్టంమహిళల సాధికారత చర్చ20/11/2023 డిజిటల్ లైబ్రరీ వినియోగం పై ఫైల్స్ చదివించడం మాకిష్టం ఇలా వార్షికోత్సవాలు ముగుస్తాయని లింగాల గ్రంథాలయ అధికారి జయమ్మ పేర్కొన్నారు.

## విశాఖ ఉక్కుపై...రాష్ట ప్రభుత్వం స్పందించాలి

### నిరసనలో విద్యార్థుల సంఘము డిమాండ్..




**కమలాపురం మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ డిమాండ్ చేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యా సంస్థల బంద్ లో భాగంగా కమలాపురంలో ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ 32 మంది ప్రాణ త్యాగంతో విశాఖ ఉక్కు పరిశ్రమ ఏర్పడిందన్నారు. అలాంటి పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరిం చాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన హామీల్లో భాగంగా కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే అంశంపై కూడా ఈ రాష్ట్ర ఎంపీలు వాళ్ల స్వార్థ ప్రయోజనాల కోసం నోరు మెదపకపోవడం ప్రజలకు తీరని అన్యా యం చేసనట్లుఅవుతుందిఅన్నారు.ఇప్పటికైనా విశాఖ హక్కు పరిరక్షణ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసంఅన్ని రాజకీయ పార్టీలు కలిసి రావా ల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రానికి ప్రయోజ నాలు కల్పించేరాష్ట్రవిభజనహామీలకోసంకేంద్ర ప్రభుత్వంపై ఉద్యమించినప్పుడే ప్రయోజనం కలుగుతుందన్నారు. అన్ని వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో రాష్ట్రంలోని నిరుద్యోగులుఉద్యోగ ఉపాధి కోసం వలస వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపైరాష్ట్రప్రభుత్వంప్రజల్ని మభ్యపెట్టే విధంగా కాకుండా, చిత్తశుద్ధితో పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు, ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ యు నాయకులుచరణ్,చంద్ర, వంశీ, హరి పాల్గొన్నారు..

## మైదుకూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఎక్స్రే, యంత్ర విభాగాన్ని ఏర్పాటు చేయాలి

### - ఏవి.రమణ రైతు నాయకులు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలను ప్రభుత్వమే అందిస్తున్నామని ప్రచారం చేస్తున్నారు తప్ప కింద వైద్యశాలలో ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు అందడం లేదని రైతు సేవా సమితి వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు ఏవి రమణ అన్నారు. ఈరోజు వనిపెంట ప్రభుత్వ వైద్యశాలను వనిపెంట ప్రాంత రైతు సంఘం సభ్యులతో కలిసి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ ఉద్యోగస్తులతో వైద్యశాలకు వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సంద ర్భంగా ఈ వైద్యశాల పరిధిలో ప్రజలకు అందాల్సిన సేవలు అందుతున్నాయని ఏదన్న ఎక్స్రే గాని, స్కానింగ్ యంత్రాల ద్వారా రోగనిద్దారణ చేసుకోవా లంటే ఈ వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్స్ కడప లేదా పొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలలకు రేపర్ చేస్తే అక్కడ వైద్యశాలల్లో స్కానిం గ్, లేదా ఎక్స్రే యంత్ర పరికరాల ద్వారా రోగనిద్దారణ చేసుకోవా లంటే పేద మధ్యతరగతి ప్రజలకు రెండు లేదా మూడు రోజుల సమయం పడుతుందని కావున నియోజకవర్గ కేంద్రమైన మైదుకూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఎక్స్రే స్కానింగ్, యంత్ర పరికరాలను ఏర్పాటుచేసి ప్రజలకు మరింత స్థాయిలో వైద్య సేవలు చేయాలని వారు కోరారు., పై సమస్యపై ప్రభుత్వం పది రోజులలో స్పందించకపోతే రైతు సేవా సమితి మైదుకూరు నియోజకవర్గ సమితి ఈవిధరూపాలలో సమస్య పరిష్కారం కోసం ఉద్యమిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సమితి మైదుకూరు నియోజక వర్గ అధ్యక్షులు మాడిశెట్టి సహ దేవుడు, మైదుకూరు మండల శాఖ అధ్యక్షులు కోటయ్య మురళి రైతు నాయకులు కత్తి నాగిరెడ్డి రమేష్ గురు శంకర్ చింతకుంటభాష చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర విద్యాసంస్థల బంద్ విజయవంతం : ఎస్ఎఫ్ఐ




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరిగేటువంటి అన్ని విద్యాసంస్థల బంద్ ను అన్ని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేసే ఈ బంద్ జమ్మలమడుగు, మైలవరం,ముద్దనూరు మండలాలలో విజయంతమైందనీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోనీ అన్ని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు విద్యార్థులతో రాష్ట్ర బంద్ గూర్చి వివరించిన అనం తరం విద్యార్థులు తరగతి గదుల నుంచి వాకౌట్ చేసి విద్యార్థి , యువజన సంఘాల బంద్ కు మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేటు వారికి చారు చౌకగా అప్పగించాలని చూస్తుందని దీన్ని వ్యతిరేకిస్తున్నామని అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లో నడుస్తున్న స్టీల్ ప్లాంట్ ను మేము నడపలేము అంటూ కేంద్రం ఎందుకు చెప్తుందో అర్థం కావడం లేదు ఆనాడు కరోనాకాలంలో దేశానికే ఆక్సిజన్లు ఇక్కడి నుంచే సప్లై చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆనాడు విశాఖ స్టీల్ ప్లాంట్ స్థాపనకై 32 మంది కార్మికులు ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన స్టీల్ ప్లాంట్ అది అటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోమని వారు తెలిపారు. అదే విధంగా కడప ఉక్కు – రాయలసీమకు హక్కు అంటూ కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఎప్పటినుండో కోరుతున్నామని అయితే గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి కాక రెండుసార్లు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారే కానీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసిన పరిస్థితి లేదు. ఆంధ్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర మోసం చేస్తుందని వారు తెలిపారు. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు రాక చదువుతున్న విద్యార్థులకు ఇంకా అందని స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్, విద్యా దీవెనలు, గాని వసతి దీవెనలు, గాని ఇంతవరకు సరిగ్గా ఏ ఒక విద్యార్థికి పూర్తిస్థాయిలో ఇవ్వకుండా షరతులు విది%శీ%చి ఈ ప్రభుత్వ చాల మంది విద్యార్తులకు మౌలిక వసతులు కల్పించడంలో జాప్యం జరుగుతుందన్నారు. అంతేకాక అధికారంలోకి రాకముందు ప్రతి ఒక్క విద్యార్థికి ఉచిత విద్య అందిస్తామని చెప్పి పీజీ విద్యార్థులకు జీరో నెంబర్ 77ను రద్దు చేసి వారికి అందించాలని ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షి లను ఇవ్వాలని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల నిధులు కేటాయించాలని అలాగే పిజీలు , బీటెక్ లు ఉన్నత చదువులు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి కోసం వలస వెళ్తున్నారని తెలిపారు మన జిల్లాలో కడప ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో కేంద్రం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం మెడలు వంచైనా సరే ఉక్కు పరిశ్రమను సాధించుకుందాం ప్రత్యేక హెూదాను సాధించుకుందాం నాకు 25 మంది ఎంపీలను ఇవ్వండి అని చెప్పాడు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 2007 జూన్ 10వ తారీఖున జమ్మలమడుగు మండలం చిట్టి మింటి చింతల గ్రామం వద్ద ఉక్కు బ్రాహ్మణి పరిశ్రమను శంకుస్థాపన చేసి ఉన్న సంవత్సరాలు ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మంది ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అందుకు 10,760 ఎకరాల భూమికి తక్కువ ధరలను కొనుగోలు చేసి కేటాయించారు అనంతరం ప్రభుత్వమే లిస్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించాలని ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్ర విభజన జరిగే సందర్భంలో పార్లమెంట్లో చేసిన విభజన చట్టంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలని చట్టం చేశారు. అంతేకాక2019 డిసెంబర్ 23 తారీఖున సమీపంలో హైదరాబాద్ హైగ్రీవ స్టీల్ లిమిటెడ్ పేరుతో ఉక్కు పరిశ్రమ కు శంకుస్థాపన చేసి మరో పునాదిరాయి వేసి 2సార్లు కొబ్బరికాయలు కొట్టడం జరిగిందని వీటివల్ల నిధులు వృధా తప్ప నిరుద్యోగ యువతీ యువకులకు ఎక్కడే గాని ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేయడం జరిగిందన్నారు. కావున మన ప్రాంతంలో నిరుద్యోగ యువత యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తులసి ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రఘురాముడు హుస్సేన్ మియా, గౌస్ ,ఇషాద్ అహ్మద్ బాబ బాషా , సన్ని , చరణ్ , పవన్ ,డివైఎఫ్ఐ పట్టణ నాయకులు గోపి ,అంజి , నరసింహ , సూరి ,రాఘవ, తదితర నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్లలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



– పునాదిరాళ్లకే పరిమితమా? ఉక్కు పరిశ్రమను నిర్మించరా? ఎస్ఎఫ్ఐ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ సందర్భంగా పోరుమామిళ్ల మండలంలోని అన్ని విద్యాసంస్థలు బంద్ విజయవంతం జరిగిందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా ఎన్నేళ్లని రాయలసీమను కరువు సీమని చెప్పుకుందాం. ఎన్నాళ్ళని ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వలసలు వెళదాం. పాలకుల నిర్లక్ష్యానికి బలి అవుతూనె ఉందామన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని చట్టం చేశారుకదా మరి ఎందుకు నిర్మించలేదు అని ప్రశ్నించారు ఇప్పటికి ఉక్కు పరిశ్రమకు ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు శంకుస్థాపనలు, నాలుగు పునాదిరాళ్ళు వేశారే తప్ప కనీసం 300 కోట్ల రూపాయలు కూడా నిధులు కేటాయించకుండా ఉక్కు పరిశ్రమ ఎలా నిర్మాణమవుతుం దన్నారు. ప్రభుత్వమే 9 స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో పరిశ్రమ నిర్మించాలని ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్ర విభజన జరిగే సందర్భంలో పార్లమెంటులో చేసిన విభజన చట్టలో ఉక్కు పరిశ్రమను నిర్మిం చాలని చట్టం చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కౌగిలిలో ఒదిగి 2018 తరువాత ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేర్చుకోలే కపోయి పార్లమెంటులో చేసిన దానికి విలువ లేదని బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నారా చంద్ర బాబు నాయుడు కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె వద్ద 2018 సెప్టెంబర్ 27వ తేదీన 18 వేల కోట్ల అంచనా వ్యయంతో మూడు మిలియన్ టన్నుల సామ ర్థ్యంతో రాయలసీమ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారన్నారు. నిధులు కేటాయించలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అధికారం చేజిక్కించుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23వ తేదీన జమ్మలమడుగు సమీపంలో ఆంధ్రప్రదేశ్ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ పేరుతో ఉక్కు శ్రీ పరిశ్రమకు శంకుస్థాపన చేసి పునాదిరాయి వేసి, నాలుగోసారి ఫిబ్రవరి 15, 2023న శంకుస్థాపన చేశారని నిధులు కేటాయించకుండా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చారన్నారు ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎవరోవస్తారు ఏదో చేస్తారు అనుకుంటే పొరపాటే మనం మన హక్కుల కోసం పోరాడే సాధించుకుందాం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సందీప్, మండల నాయకులు వంశీ, వినయ్ నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వంట ఏజెన్సీలకు జీతాలు పెంచాలి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న వంట ఏజెన్సీ లకు వేతనాలు పెంచి ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ డిమాండ్ చేశారు. కడపజిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనము ను పిడుగు మస్తాన్ పరిశీలించారు. ఈసందర్భంగాఆయన భోజన కార్మికులసమస్యలను అడిగి తెలు సుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో, అధికారులు వేధింపులతో వాంట్స్ ఏజెన్సీలు అవస్థలు పడు తున్నారన్నారు. జగనన్న గోరు ముద్ద పేరుతో పిల్లలకు రోజుకు ఒకటి రకరకాల భోజనాలను పెట్టడంసంతోషమేనని, అందుకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వడంలో, ధరలకు అనుగుణంగారేట్లు ఇవ్వ కపోవడం,సకాలంలో బిల్లులు చెల్లించక పోవడం,నాణ్యమైన బియ్యం ఇవ్వకపోవడంలో, వంట పాత్రలు, డ్రెస్ కోడ్ ఇవ్వడంలో, శ్రమకు తగిన వేతనం ఇవ్వడంలో, పీఎఫ్, ఈఎస్ఐ, కల్పించడంలో, కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు విఫలమయ్యారన్నారు. వంట ఏజెన్సీ లురాబియా,ఖాసింబి, గౌసియా, మహమ్మద్ రఫీ,తదిత రులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానంకు మరమ్మత్తులు



మైదానంలో మరమ్మత్తుల కొరకు కొలతలు తీస్తున్న దృశ్యం

**నందలూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి సూచనతో నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో మరమ్మత్తులకు బుధవారం శ్రీకారం చుట్టారు. గ్రౌండ్ మరమ్మత్తుల సమస్య ఎంతో కాలంగా కలగా నిలిచిపోయి ఉండగా స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ స్కౌట్ గ్రూప్ వ్యవస్థాపకులు వేపగుంట సాంరాజ్ మైదానం యొక్క స్థితిగతులు, నూతన స్టేజి భవనము, స్త్రీలకు, పురుషులకు డ్రెస్సింగ్ రూములు( గదులు) నిర్మాణం, ఇతర మరమ్మత్తుల కొరకు విన్నవించుకోగా, వెంటనే అమర్నాథ్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయగా దీంతో కడప అసిస్టెంట్ ఇంజనీర్ ప్రశాంత్, సిబ్బంది ఉదయం గ్రౌండ్ కొచ్చి క్రికెట్ పిచ్, ప్రహరి గోడ, స్టేజి, డ్రెస్సింగ్ గదులు విషయమై కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి మారుతి, మండల నాయకులు గుండు మల్లికార్జున్ రెడ్డి. నందలూరు పంచాయతీ ఉపసర్పంచ్ ఇబ్బు. సీనియర్ క్రికెట్ ప్లేయర్ గ్రీష్మంత్ రెడ్డి. ఆనాల మధు.హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ వి. డేవిడ్ కళ్యాణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ప్రగతి యూనిట్ ఏర్పాటు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల శ్రీ వైయస్. జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మెప్మా మిషన్ డైరెక్టర్ శ్రీమతి వి. విజయలక్ష్మి మేడం ఆదేశాల మేరకు పులివెందుల పట్టణం నందు మహిళా ప్రగతి యూనిట్ ఏర్పాటు చేయాలని తెలియజేశారు . వాటిలో భాగంగా బుధవారం మెప్మా పథక సంచాలకులు వై.సురేష్ రెడ్డి పట్టణంలోని లయోలా డిగ్రీ కాలేజ్ పక్కన యూనిట్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించడం జరిగింది.స్థలం పిడి ఒకే చేశారు. అదే విధంగా ప్రగతి యూనిట్ ఏర్పాటు చేస్తున్న సభ్యురాలతో మాట్లాడి తొందరగా ప్రారంభించాలనిఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి గంగులయ్య, సిఓ నాగమునెప్ప నాయుడు సభ్యురాలు షమీమ్ పాల్గొన్నారు.

# ఎస్పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ పరామర్శించిన పైడిపల్లి కిషోర్

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం మురారి చింతల గ్రామం నందు ఎస్పీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ రామ్మోహన్ స్వగృహము నందు అతని యోగక్షేమాలు ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇటీవల ఆయనయాక్సిడెంట్కు గురైన విషయాన్ని తెలుసుకొని రామ్మోహన్ కి అండగా నేనున్నానని భరోసా ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ ఎస్పీఎఫ్ సలహాదారులు కంభం అంజిరెడ్డి పాల్గొని కాశీ రామ్మోహన్ యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని మా రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ ఆదేశాల మేరకు నా వంతు ఆర్థిక సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని ఆయన మెరుగు పడేంతవరకు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటానని అంజిరెడ్డి తెలియజేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కిషోర్ అంజి రెడ్డిని అభినందించారు ఇటువంటివారు ఎస్పీఎఫ్ కు చేదోడువాదోడుగా ఉండడం అభినంద దా యకమని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు చేశారు.



# అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగు పోటీలు

– మూడవరోజుకు చేరుకున్న రాష్ట్రస్థాయి ఓల్డ్ కేటగిరి విభాగం వృషభ రాజుల బండలాగు పోటీలు ఘన విజయం

– నిత్య అన్నదానం సాంస్కృతిక కార్యక్రమాలతో హెూరెత్తిన జన సమూహం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగు పోటీలు జాక్పాట్ లో మొదటి బహుమతి 3 లక్షలు రెండవ బహుమతిగా 2 లక్షలు మొదటి రోజు రెండవ రోజు ముగించుకొని మూడవ రోజుకు చేరుకున్న వృషభ రాజుల బండలాగు పోటీలు ఘనవిజయం సాధించాయి. చెక్కభజన నిత్యం అన్నదాన కార్యక్రమాలతో తండోపతండాలుగా వచ్చిన జన సమూహాల మధ్య ఎంతో సంబరంగా సాగాయి. 8వ తేదీ బుధవారం శ్రీ శ్రీ శ్రీ దిగంబర అవధూత కొండయ్యస్వామి 42వ జన్మదిన వేడుకల శుభసందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ధరణితిమ్మాయపల్లె గ్రామం మైదుకూరు మండలం వైయస్సార్ కడప జిల్లాలో ఓల్డ్ కేటగిరి విభాగం విజేతలు లిస్ట్ 1వ బహుమతి సాధించిన వారు కె.వి బుల్స్కుర్ర వెంకటేష్ యాదవ్మైదుకూరు టౌన్ వైయస్సార్ కడప జిల్లా, 4428.03 అడుగులు లాగి 40118 రూపా యలు2వ బహుమతి సాధించిన వారుభూమిరెడ్డి వెంకట యోషిత్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి నగర్,ప్రొద్దు టూరు టౌన్, వైయస్సార్ కడప జిల్లా4200 అడుగులు లాగాయి30118 రూపాయలు3వ బహుమతి సాధించిన వారుమూలె ప్రసాద్ రెడ్డి పోతురెడ్డిపల్లె గ్రామంమైదుకూరు మండలం వైయస్సార్ కడప జిల్లా4000 అడుగులు20118 రూపాయలు4వ బహుమతి సాధించిన వారుకేఎస్ అమరేశ్వర్ రెడ్డి చిన్నకొమెర్ల గ్రామంమైలవరం మం డలం వైయస్సార్కడపజిల్లా3917.09 అడు గులు10118 రూపాయలు5వ బహుమతి సాధిం చిన వారుమూలె సూరా రెడ్డి పోతురెడ్డిపల్లె గ్రామం మైదుకూరు మండలం వైయస్సార్ కడప జిల్లా 3551అడుగులు లాగి 5118 బహుమతులు పొం దడం జరిగిందని వ్యాఖ్యతలు సదాశివరెడ్డి, నారా యణస్వామి, చంద్రమోహన్ రెడ్డి తెలపడం జరిగింది.

# విశ్వరూప మహాసభ పోస్టర్ల విడుదల



**జమ్మలమడుగు మేజర్న్యూస్ :** ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకై ఈనెల 11న హైదరాబాదులో జరుగు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరయ్యే మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం జమ్మలమడుగు పట్టణములో స్థానిక ఎస్సీ కాలనీలో మాదిగల విశ్వరూప మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఉద్యోగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు పిచ్చికె బాబు, మాట్లాడుతూ మాదిగల చిరకాల ఆకాంక్ష సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కొరకు దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగబోయే ఈ మహాసభకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరము కన్నెలూరు, గొనిగనూరు, పొన్నచోట, గండికోట, అంజనాపురంఅంబవరముసునాపు రాళ్లపల్లె, ఉప్పలపాడు తదితర గ్రామాల్లో ప్రచా రాన్ని చేపట్టి ఇంటింటికి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షులు కె .బాల ఓబయ్య, నియోజకవర్గ ఇన్చార్జి వై. చిన్నయ్య, జిల్లా నాయకులు నరసింహులు, చంద్రకుమార్, బంతలఓబులేసు, వెంకట సుబ్బయ్య, నియోజకవర్గ ఎమ్మార్పీఎస్అధ్యక్షులుదస్తగిరి, మండల నాయకులు నాగన్న,చంద్ర, ప్రతాప్ శేఖర్, సుధాకర్, యువసేన నాయకుడు చందు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ సూపర్ సక్సెస్

– ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకుల వెల్లడి




**మదనపల్లె,మేజర్న్యూస్ :** కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు,విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో కేజీ టు పేజీ బందులో భాగంలో మదనపల్లిలో ఏఐఎ స్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బందును విజయ వంతం చేయడం జరిగింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీ ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాధవ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ లుమాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆపాలని,అక్కడ కార్మికులు చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు నేటితో వెయ్యి రోజులకు చేరుకున్న సందర్భంగా విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని మద్దతు తెలిపిన సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా కేజీ టు పీజీ వరకు బందుకు పిలుపు నివ్వడం జరిగిందన్నారు.ఆ నేపథ్యంలోనే మదనపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐఆధ్వర్యంలో బంద్ విజయవంతమైందన్నారు.విశాఖ ఉక్కు కర్మాగారం ప్రత్యక్షంగా పరోక్షంగా వేల మందికి ఉపాధి కల్పిస్తుంది.అలాంటి ఉక్కు పరిశ్రమను ఈరోజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నష్టాల్లో నడుస్తుందని ప్రజలకు ఎత్తిచూపుతో ఆంధ్రప్రదేశ్ ఐదు కోట్ల ప్రజల సొమ్మును ఇవాళ ప్రైవేట్ వ్యక్తు లకు ధారాదత్తం చేయడం చాలా బాధాకం మన్నారు.అలా చేయడం వల్ల అనేకమంది ఉద్యోగు లకు ఉద్యోగాలు ఉండవని వారి యొక్క కడుపును కొట్టే పనులు ఇవాళ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేపడు తున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా ఇవాళ రాష్ట్రంలో వేలమంది కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినటువంటి ఈ యొక్క కర్మాగారాన్ని ఇవాళ ప్రైవేట్ కరణ చేస్తామంటే ఊరుకునేది లేదని వారు ప్రభుత్వానికి హెచ్చరిం చారు.ఇలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే,వారిని మోసం చేసే క్రమంలో నడుచుకుంటే రాబోయే ఎన్నికల్లోవిద్యార్థి,యువజనసంఘాలుగా ఊరుకునేది లేదని,రాబోయే రోజుల్లో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుతోమళ్లీపోరాటంచేస్తూ,కడప ఉక్కు కర్మాగారం కోసం అలుపెరగని పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా రాష్ట్ర ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు వినయ్,సహాయ కార్యదర్శి కమల్, లూయిసా సంతోష్,భవ్య, గంగరాణి, శ్రీనాథ్, అనిల్,ఎస్ఎఫ్ఐ నాయకులుతదితరవిద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

– విశాఖ ఉక్కు పరిరక్షణ, కడప ఉక్కు సాధనకై పిలుపు..

– పాల్గొన్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు



**వేంపల్లె మేజర్ న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షణ, కడప ఉక్కు కర్మాగారం సాధనకై ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విధ్యార్థి సంఘాల పిలుపుతో బుధవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బంద్ విజయవంతం అయిందని ఆ సంఘ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మం తెలిపారు. విశాఖ ఉక్కును ఆంధ్రుల హక్కుగా ఎన్నో పోరాటాలనంతరం సాధించుకున్నదని, అలాంటి ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించే విషయం ముమ్మాటికి తప్పని, దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. అలాగే రాయలసీమ ప్రాంతంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు కడపలో గత ప్రభుత్వాలు శంకుస్థాపనలు చేయడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడినంతరం ఉక్కు కర్మాగారం కోసం రెండుసార్లు శంకుస్థాపనలు, శిలాఫలకాలు వేశారే తప్ప కర్మాగారం నిర్మాణ ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రాన్ని నిలదీయాల్సింది పోనిచ్చి, కేంద్రం వద్ద చేతులు కట్టుకుని ఉందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రఫీ, మహమ్మద్, గోపాల్, ఏఐవైఎఫ్ నాయకులు వెంకట్రామిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ నియోజకవర్గం జనసేన పరిశీలకులుగా మైఫోర్స్ మహేష్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ జనసేన పార్టీ పరిశీలకులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్నియమితులయ్యారు. రానున్న తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ తరఫున నియోజకవర్గ అభ్యర్థుల్లుగా తెలంగాణలో బిజెపి – జనసేన కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నా జనసేన పార్టీ తరఫున ఎనిమిది నియోజకవర్గాల్లో అభ్యర్థులని నిలబెట్టడం జరిగింది.వారికి బుధవారం జనసేన పార్టీ అధినేత బీఫాంలను అందజేశారు.ఈ క్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ అభ్యర్థుల్లుగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నియమించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మదనపల్లి నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ ని తెలంగాణలోని నాగర్ కర్నూల్ నియోజకవర్గం జనసేన పార్టీ పరిశీలకులుగా నియమించారు.ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకింత బాధ్యతని అప్పగించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు.నాగర్ కర్నూల్ లో జనసేన పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేసి,జనసేన అభ్యర్థి అయినటువంటి లక్ష్మణ్ గౌడ్ వంగా విజయానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# ప్రభుత్వం అతికిరాతకంగా వ్యవహరిస్తుంది

చంద్రబాబు సహకారంతో అభివృద్ధి – వచ్చే ఎన్నికల్లో జగన్ కు గుణపాఠం తప్పదు – మాజీ ఎమ్మెల్యే వీరశివ రెడ్డి, రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ



**కమలాపురం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల ఈ ప్రభుత్వం అతికిరాతకంగా వ్యవహరిస్తుంది. ప్రజలంతా గమనిస్తున్నారు వచ్చే ఎన్నికల్లో జగన్ తాతకు తగిలేలా గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని కమలాపురం మాజీ శాసనసభ్యులు జి వీర శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి కమలాపురంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ధ్వజస్తంభ స్థాపన కార్యక్రమానికి హాజరై అనంతరం విలేకరులతో రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మతో కలిసి వీర శివారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కమలాపురం నియోజకవర్గంలో అన్ని విధాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాబోయే ఎన్నికలు విరు పార్టీలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉంటాయని ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీ గెలిచే వారికే టికెట్ ఇవ్వాలని పేర్కొన్నారు. కమలాపురం నియోజకవర్గం నుంచి తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించా మన్నారు, ప్రజలకు అవసరమైన రోడ్లు వంతెనలు నిర్మించామన్నారు. వచ్చే ఎన్నికల్లో మరో మారు తనకు అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి సాధిస్తాం అన్నారు, అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా అభివృద్ధిలో నడిపించిన వ్యక్తి మాజీఎమ్మెల్యే వీర శివారెడ్డి అన్నారు. ఆయన హయాంలో ప్రతి కార్యకర్త ఎంతో నిజాయితీగా పని చేశారని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి వీర శివారెడ్డి చేసిన సేవలుమరువలేనివని,సువర్ణఅక్షరాలతోలిఖిం చదగినవన్నారు. ఆయన కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధమేనని సాయినాథ్ శర్మ పేర్కొన్నారు. కమలాపురం నియోజకవర్గం అభివృద్ధిలో 20 సంవత్సరాల వెనుకబడిం దన్నారు.కమలాపురం నియోజకవర్గం మళ్లీ అభివృద్ధి సాధించాలంటే వీర శివారెడ్డి అవసరం అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అలాంటి వారికి అవకాశం కల్పించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గం టికెట్టు అభివృద్ధి చేసే వారికే అవకాశం కల్పించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో సాయినాథ్ శర్మ, వీర శివారెడ్డి అనుచరులు పాల్గొన్నారు..